బంగారు కవరింగుకు మేలుబడిన్ శారదా ఆభరణములు
శారదా గోల్డు కవరింగ్ వర్క్స్ (REGD) చిలకలపూడి పోస్టు, మచిలీపట్నం (ఆంధ్ర)

ఆంధ్రపత్రిక

కె. వీరోగారి ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 287
శుక్రవారం 22-1-1965 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

4-వప్రణాళికలో రష్యా చేభారత్‌కు 150 కోట్ల రూబుళ్ల సహాయం

విదేశీ ద్రవ్యావసరాలపై మాస్కోకు ఢిల్లీ నివేదిక: 3-వ ప్రణాళికకంటే రెట్టింపు

మాస్కో, జనవరి 21: నాల్గవ ప్రణాళికకు కావలసిన విదేశీద్రవ్యపు సహాయం వివరాలను భారతప్రభుత్వం రష్యా ప్రభుత్వానికి అధికారికంగా తెలియజేసింది. ఈ ప్రణాళికలో రష్యాద్వారా 150 కోట్ల రూబుళ్లవరకు సహాయం లభించాలని భారతప్రభుత్వం ఆశిస్తున్నది.

ఈ వ్యవహారంలో భారతరాయబారి శ్రీ కౌల్ త్వరలోనే రష్యన్ అధికారులతో ప్రాథమికమైన చర్చలు ప్రారంభిస్తారు. నాల్గవ ప్రణాళికకాలంలో రష్యా భారతదేశానికి ప్రధాన పరిశ్రమల అభివృద్ధికి సహాయాన్ని సమకూర్చవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

నాల్గవ ప్రణాళిక మూడవ ప్రణాళికన్నా మొత్తము పెట్టుబడి విషయంలో రెట్టింపుగా వుంది. మూడో ప్రణాళికకు సోవియట్ యూనియన్ 750 మిలియన్ రూబుళ్ల దాకా సహాయాన్ని సమకూర్చింది. అందువల్ల ఇప్పుడు ఈ నాల్గవ ప్రణాళికకు అవసరమైన విదేశీద్రవ్యపు సహాయంలో 22 శాతందాకా రష్యాలవ లభిస్తే బాగుంటుందని భారత ప్రభుత్వం భావిస్తున్నది. అట్లా లెక్కవేస్తే రష్యానుండి భారతదేశం 1500 మిలియన్ డాలర్ల సహాయాన్ని చతుర్థ ప్రణాళికకాలంలో పొందాలని ఆశిస్తున్నట్లు విదితం అవుతున్నది.

ఇప్పుడు ఇక్కడి పరిశీలకులు ఈ సహాయం విషయంలో రష్యా బారత్‌పట్ల అనుకూలంగా వ్యవహరించవచ్చునని, ఉక్కు, భారీ యంత్రపరికరాలు, నూనె, బొగ్గు, జలవిద్యుత్ ప్రాజెక్టులు మొదలైన కీలకపరిశ్రమలకు తగు సహాయాన్ని సమకూర్చవచ్చునని అనుకుంటున్నారు.

ఇప్పుడు మాస్కోలో రాయబారి శ్రీ కౌల్ మంతనాలు ప్రారంభించి, అవి పూర్తిఅయిన అనంతరం, భారతదేశంనుంచి ఒక ఉన్నతస్థాయి ప్రతినిధివర్గం ఒకటి మాస్కోకు బయలుదేరి పోతుంది. అప్పుడు ఈ సహాయం తాలూకు అన్నివివరాలను నికరం చేసుకుంటుంది.

ఆగ్నేయాసియాదేశాలను చిరదక్షిణఅమెరికా ఖండపుదేశాలనుంచిగానుమతిచేసుకొనే సరుకులపై కస్టమ్సు పన్నులు అంటూ వదని పద్ధతిని ఇటీవల రష్యా విధ్రుతుచేసింది. ఈ పన్నుల విధింపును ఈ సంవత్సరం జనవరి ఒకటినుంచి రద్దుచేసింది. ఇందువల్ల భారత్‌కు మంచిలాభం వుంటుందని పరిశీలకులు అంటున్నారు.

ఈ కస్టమ్సు పన్నుల రద్దునుగూర్చి వ్రాస్తూ ఇటీవల 'ఇజ్వెస్టియా' పత్రిక ఇట్లా వివరించింది. "సమితి అంచనాల ప్రకారం అమెరికా, బ్రిటన్, జపాన్, హాలండ్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీలు ప్రతిసంవత్సరం, ఈ కస్టమ్సు సుంకాలవల్ల, ఆగ్నేయాసియా దేశాలనుండి, దక్షిణ అమెరికా, దేశాల నుండి 800-900 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదిస్తున్నట్లు తేలుతున్నది. ఇటువంటి పన్నులు సర్వమానవదేశాల వ్యాపారాభివృద్ధిని దెబ్బతీస్తున్నాయి.

ఇరాన్ ప్రధానిపై కాల్పులు

టెహ్రాన్, జనవరి 21: నాటి ఉదయం ఇరాన్ ప్రధాని మజ్లిస్ (పార్లమెంటు) దిగువ సభలో ప్రవేశిస్తూవుండగా ఎవరో ఆయనపై కాల్పులు సాగించారు. ఆయన గాయపడ్డారు.

ఇరాన్ ప్రధాని శ్రీ మన్‌సూర్‌కు తుపాకి గుండువచ్చి కంఠానికి తగిలింది. ఆయన్ను వెంటనే ఆస్పత్రిలో చేర్చారు.

ఈ కాల్పులు సాగించినట్లు చెప్పబడు తున్న వ్యక్తిని అరెస్టుచేశారు.

కాస్పియన్‌సింధుశాఖ తీరంలోని, నము ద్రపు ఆడుగుభాగంలో మానవగమల అన్వేషణను గురించి కొన్ని మానవకంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను ఆమోదించేందుకు పార్లమెంటు ఒక బిల్లును ఆయన మజ్లిస్‌లో ప్రతిపాదించవలసివుంది.

భారత అభివృద్ధికి బ్రిటన్ సహాయం

శ్రీమతి బార్బరా కాజిల్ ఆశాభావం: ప్రణాళికా ప్రగతిపై ప్రశంస

లండన్, జనవరి 21: భారతదేశంలో ప్రణాళికాధికారులు సాధించిన అభివృద్ధి ఫలితాలను బ్రిటిష్ అంతర్జాతీయాభివృద్ధి శాఖ మంత్రి అయిన శ్రీమతి బార్బరా కాజిల్ నిన్న ఇక్కడ ప్రశంసించారు.

భారత ఉపఖండంలో రెండువారాలపాటు తను జరిపిన పర్యటన ప్రధానోద్దేశం, అదేలోని వివిధ పథకాలు ఎలా కొనసాగుతున్నది, బ్రిటన్ సహాయం ఎలా వినియోగపడుతున్నదీ ప్రయోగం పరిశీలించడమేనని, అది ఫలప్రదమైనదని ఆమె అన్నారు. పర్యటన ముగించుకొని ఆమె నిన్న ఇక్కడికి వచ్చారు.

భారతదేశంలో ప్రణాళికా విధానం విధానపరమైనదన్న వాదాన్ని ఆమె నిరాకరించారు. గత పందొమ్మిదేళ్లలో తోటిపాట్లు ఉన్నప్పటికీ, ప్రణాళికలక్రింద వివిధ పథకాలు విజయవంతమైనవని ఆమె అన్నారు.

ప్రణాళికలలో వివిధాంశాల ప్రధాన్యాలను గుర్తించి భారత ప్రణాళికా నిర్దేశకులు సలహాలు చెప్పి తమకోసం అంటే వారిని "అభివృద్ధి చేయడం"మేనని "ప్రణాళికలకు చేపట్టిన పథకాలువారుః మనం (బ్రిటిష్ జాతీయులు) కొత్తవారం" అని ఆమె అన్నారు.

భారత, పాకిస్తాన్ దేశాలలో తమ పర్యటన ఇరుప్రదేశాలనీ, తదుపరి మిగిలిన ప్రపంచపు దేశాలకుకూడా సందర్శించి బ్రిటన్ ఆర్థిక, సాంకేతిక సహాయం విస్తరించడానికాలను పరిశీలించడం సంభవమనీ ఆమె అన్నారు.

వ్యవసాయాభివృద్ధి, కుటుంబ నియంత్రణ అనేవి రెండు భారత్, పాకిస్తాన్ దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలని ఆమె అన్నారు.

ఈ విషయంలో ఆ రెండు దేశాలు బృహత్తర కార్యక్రమాలను చేపట్టాయని ఆమె అన్నారు.

ఈ దేశాలకు సహాయంచేసే విషయమై భవిష్యద్విధానాన్ని రూపొందించడంలో తన పర్యటన ఎంతైనా ఉపకరించగలదని ఆమె అన్నారు.

ఉత్తర వియత్నామ్ గ్రామంపై అమెరికా యుద్ధనౌకల దాడి

హనోయ్ ప్రభుత్వ ఆరోపణ: అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి ఫిర్యాదు

హనోయ్, జనవరి 21: ఉత్తరవియత్నామ్‌గ్రామంపై అమెరికాకు "వారికీలుబొమ్మ అయిన" దక్షిణవియత్నామ్‌కు చెందినయుద్ధనౌకలుశతఘ్నుకలతో నిన్న ఉదయం దాడి జరిపినట్లు హనోయ్ ప్రభుత్వ వార్తా సంస్థ ప్రకటించింది.

విన్హ్ స్వీకృతమండలంలోని గ్రామంపై దుర్వినయపూర్వకంగా దాడి జరిపినట్లు ఉత్తరవియత్నామ్ అధికారవార్తాసంస్థ ఆరోపించింది.

"అమెరికా తమను రెచ్చగొట్టేందుకై జరిపిన ఈ చర్యపై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి ఉత్తరవియత్నామ్ సైన్యాల ఆగ్రహం తీవ్రమైన నిరసన తెలిపినట్లుగా ఈ ప్రకటన వివరించింది.

ఉత్తరవియత్నామ్‌ను రెచ్చగొట్టే చర్యలను తక్షణమే నిలుపుదల చేయవలసిందిగా ఆ ప్రభుత్వం కోరింది.

పాథెట్ లావో అదనపు బలాలు

లావోస్ ఉత్తరప్రాంతంలోని పాథెట్‌లావో పేరుకు ఉత్తరవియత్నామ్ అదనపుబలాలను సమకూరుస్తున్నట్లు వియన్‌టియేన్ లో నిపైనికవర్గాలవారు పేర్కొన్నారు.

వియన్‌తియేన్‌కు ఈశాన్యంగా సుమారు మైళ్లదూరంలోని గ్రామానికి రెండు బెటాలియన్ల సేన వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

పెక్కుసమస్యలపై డిగాల్ ఎర్హార్డ్ ఏకాభిప్రాయం

పారిస్, జనవరి 21: సన్నిహిత సహకారానికి సన్నిహితతో సహా వివిధాంశాలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు (ఫ్రాన్స్) అధ్యక్షుడు డిగాల్ పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ ఎర్హార్డ్ చర్చలు కలిసిన సందర్భంగా వెలువడిన అధికార ప్రకటన పేర్కొంటున్నది.

చర్చలు అనంతరం నాయకద్వయం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడారు.

(ఫ్రాన్స్). పశ్చిమ జర్మనీల మధ్య సహకారం పెంపొందించడానికి ఉభయుల సన్నద్ధత రాజకీయ రంగంలో సహకారం విషయమై వివిధ సమస్యలను యూరాయన్ ఉమ్మడి మార్కెట్ రాజ్యాలతో కలసి సున పరిశీలించడానికి అంగీకరించినట్లు వారు ప్రకటించారు.

స్వయం నిర్ణయాధికార సూత్రం ప్రతిపత్తిపై జర్మనీ ఏకీకరణ జరగనివే నిజమైన శాంతికి హామీ చేకూరబోదని వారుభయులు అంగీకరించారు.

చైనా సేనలచే సిక్కిం సరిహద్దుల అతిక్రమణ

గాంగ్టోక్, జనవరి 21: గతవారంలో ఉత్తర సిక్కింలో స్పష్టంగా నిర్వచింపబడివున్న అంతర్జాతీయ సరిహద్దులను చైనా సేనలు అతిక్రమించినట్లు అధికారవర్గాల ద్వారా నేడు తెలిసింది.

దాదాపు 30 మందిదాకా సాయుధులైన చైనాసైనికులు ఈ సరిహద్దులను అతిక్రమించి దాదాపు 5 వేల గజాలు లోపలకు చొచ్చుకువచ్చినట్లు ఈ వర్గాలవారు చెప్పినదాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆ సమయంలో భారత గస్తీదళం వారిని హెచ్చరించేసింది. అంతటితో వారు వెనక్కి తిరిగి వెళ్లారని గూడా ఈ వర్గాలవారు చెబుతున్నారు.

లావోస్‌లో దురాక్రమణ

అమెరికా చర్యల నరికట్టాలని రష్యా, బ్రిటన్‌లకు చైనా అభ్యర్థన

హాంకాంగ్, జనవరి 21: లావోస్‌లో బాహాటంగా అమెరికా జరుపుతున్న సాయుధ దురాక్రమణ మే ఇండో చైనాలో యుద్ధవ్యాప్తిని అరికట్టవలసిందిగా జెనీవా మహాసభ సంయుక్తాధ్యక్ష రాజ్యాలైన బ్రిటన్ రష్యాలకు చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యి విజ్ఞప్తి చేశారు.

లావోస్, ఇండో-చైనాలలో పరిస్థితి పరిణామాలకు ఎదుర్కొనవలసిందిగా కోరుతూ బ్రిటన్ విదేశాంగమంత్రి గార్డన్ వాకర్‌కు, సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికోకు మార్షల్ చెన్‌యి లేఖలు పంపినట్టు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనాలోని బ్రిటన్, సోవియట్ దౌత్య ప్రతినిధులకు అందజేసిన ఈ లేఖలలో మార్షల్ చెన్‌యి ఇలా పేర్కొన్నారు: "జెనీవా ఒప్పందాలను అమెరికా అక్రమంగా ఇలా అతిక్రమించడం కొనసాగించనిస్తూ, దానిని అరికట్టే చర్యలేమీ గైకొనకపోతే ఇండో-చైనాపరిస్థితి ప్రమాదభరితంగా పరిణమించగలదని చైనాప్రభుత్వం పేర్కొనక తప్పదు

మరో ఆరేళ్లు నాసరే

అరబ్ రిపబ్లిక్ పార్లమెంటు నిర్ణయం

కైరో, జనవరి 21: సమైక్య అరబ్బు రిపబ్లిక్కు అధ్యక్షుడి పదవికి గమాల్ అబ్దుల్ నాసర్ అభ్యర్థిగా వుండాలని పార్లమెంటు నిన్న నిర్ణయించింది.

ఆ నిర్ణయాన్ని అంగీకరించినట్లు శ్రీనాసర్ రాత్రి ప్రకటించారు.

మార్చిలో జరిగే జనవాక్య సేకరణలో జనం ఈ నిర్ణయాన్ని ఆమోదించితే శ్రీనాసర్ మరి ఆరేళ్లపాటు అధ్యక్షుడుగా వుంటారు.

శ్రీ నాసర్ అభ్యర్థిత్వాన్ని అంగీకరిస్తూ ఇట్లా అన్నారుః ఈ పదవిని వదలి అరబ్బు సోషలిస్టు యూనియన్‌ను ఏర్పరచేందుకు అరబ్బు ప్రజలను కూడగట్టే పనికి పూనుకోవలసిన అదను వచ్చిందని చాలా సార్లు అనుకొన్నాను.

బియ్యపు మిల్లుపై దాడి: 36 బస్తాలు స్వాధీనం

ఆజంపురాలో ప్రత్యేక పోలీసుల చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27: ఆజంపురాకు చెందిన రామ్ భండార్ రైస్‌కంపెనీ యజమాని శ్రీ కన్నయ్యలాల్, నిత్యావసర సరుకుల చట్టంక్రింద హైదరాబాద్ కలెక్టర్‌కు బియ్యపు నిలవలను తెలియజరచనందుకుగాను, ప్రత్యేక గూఢచార పోలీసు విభాగం ఉద్యోగులు నిన్న నిర్బంధించారు. ప్రకటించకుండా ఉంచిన నిలవలనుంచి కన్నయ్యలాల్ గత 15 రోజులలోను 600 బస్తాల బియ్యం అమ్మినట్లు తెలుస్తున్నది. ఇన్‌స్పెక్టర్ పద్మారావు జరిపిన దాడిలో 36 బస్తాలు పట్టుబడ్డాయి.

టిబెట్‌లో చైనా ఎత్తులు విఫలం

పాంచన్ లామా పదవీభ్రష్టత వివరాలు

గాంగ్‌టాక్, జనవరి 21: టిబెటన్‌లను కమ్యూనుల జీవితంలోకి దండయాత్రలో చైనావారు యింతవరకు కృతకృత్యులు కాలేదని ఇక్కడికి చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

టిబెటన్‌లు తమ మతం, సంస్కృతి, స్థానిక జాతీయత మరచిపోయేటట్లు చెయ్యడానికి చైనీయులు మహాయాత్న పడినాయికాని లాభం లేకపోయిందనికూడా అంటున్నారు.

టిబెట్‌లో పరిస్థితి వాటికీ క్షీణిస్తున్నది. చైనా కీలుబొమ్మ పంచన్‌లామా అధికారాన్నీ వదిలినప్పుడే ఆ విషయం నూచితమైనది.

పంచన్‌లామా విధ్వంసాత్మకమైన ఉద్యమాన్ని భంగపరచే ఉద్దేశంతో విధ్వంస వ్యతిరేక చర్యలను, విద్రోహకర చర్యలను సాగించినట్లు పెకింగ్ ఆరోపించింది.

ఆయనను ముఖ్యపదవు లన్నింటినుంచి తప్పించినట్లు చైనా ప్రధాని చౌ ఎన్ లై ప్రకటించినట్లు పెకింగ్ రేడియో ఒక వార్తను ప్రసారం చేసింది.

ఇప్పటికైనా తన వైఖరి మార్చుకొనేందుకు స్వల్పమైన అవకాశం వుండేందుకు టిబెట్ సన్నాహసంఘం (ప్రిపరేటరీ కమిటీ) నభ్యత్వం మటుకు వుంచాడు. పంచన్‌లామా నుంచి మతసంబంధమైన అధికారాలు కూడా తప్పించారు.

పంచన్ లామాను నిజ పంచన్ లామాగా టాషలుంపో మఠంవారి గుర్తించలేదని తెలిసివచ్చింది.

తొమ్మిదవ పంచన్‌లామా మరణానంతరం ఆమ్డో, ఖామ్ అనేవారలు ఆ పదవిని ఆశించినారని, పరిష్కార్థం ఉభయులను లాసా పుతేలసి వున్నదని, కాని ఈలోగా చైనీయులు ఆమ్డో పంచన్‌లామా క్రింద 1951 లో ప్రకటించేశారని చెప్పబడుతున్నది. 1952లో కమ్యూనిస్టు సైన్యం మద్దతుతో ఆయన టాషీలు డిపో వశం అధిష్ఠించారు. తదాది చైనీయులతో ఆయన మిక్కిలి సహకరించడమే కాక టిబెట్‌లోవారి ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు కూడా.

జిలాంతర్గాములకు రాకెట్లు ఏర్పాటు

జకార్తా కృషి

జకార్తా, జనవరి 21: ఇండోనేషియా తన జలాంతర్గాములు లన్నింటికీ రాకెట్లు అమర్చేందుకు కృషి చేస్తున్నది. ఒక రాకెట్‌ను పరీక్షార్థం ఈవరకే ప్రేల్చింది.

గగనంలోకి వెళ్లగలరాకెట్లు ఈవరకే తాలా నజ్బెరీలకు అమర్చినట్లు అంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

గీతాబాలి మృతి

బొంబాయి, జనవరి 21: సుప్రసిద్ధ సినిమాతార, శ్రీ సమ్మికపూర్ వలె అయిన శ్రీమతి గీతాబాలి నేడు ఉదయం ఇక్కడ మరణించారు. ఆమెకు ఇద్దరు పిల్లలు. ఆమె మృతిపట్ల సంతాప సూచకంగా ఇక్కడి ఫిల్మ్ స్టూడియోలు, ఫిల్మ్ సంస్థలు నేడు మూసివేశారు.

అతి మూత్ర రోగులందరికీ ఉచిత సలహా

మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి. (Diabetes Mellitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతి మూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము, శరీరమంతా పోట్లు, బడుపు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగువర్య తీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక శ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌జెక్షన్లు, కఠిన పత్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధిని పరిహరణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మించిపోకముందే మాకు వ్రాయండి.

VENUS LABORATORIES (I.P.) P. O. Box No. 587 CALCUTTA-2

పనామా
ఇవి చివరి పీల్చువరకూ మంచివి

ప్రత్యేకతతో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 633 Ta. Greens' Advtg.

ఉచితము ! ఉచితము ! !

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతిపొందిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం ఆపైన కొన్ని రోజుల్లోనే పూర్తిగా లాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక సర్టిఫికెట్ మందుఇవ్వబడును. వివరములకు వ్రాయుమూ మోసపోకండి.

Ashoka Treatment Centre,
P. O. Katri Sarai (Gaya)

1964-65
మదరాసు రేసులు
ఆదివారము ... 24-1-65
ది మద్రాస్ గోల్ కేజ్
మంగళవారము ... 26-1-1965
ది ఇండియన్ రిపబ్లిక్ కప్

పబ్లిక్ నోటీసు

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఈస్ట్రన్ రైల్వేమెన్స్ కో ఆపరేటివ్ లైఫ్ ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్, చక్రధరపూర్ యూనిట్‌చే శ్రీ కే. శ్రీనివాసన్; గార్డు, దక్షిణరైల్వే, బిట్రగుంట, నెల్లూరు జిల్లా, వారి జీవితంపై జారీచేసిన 38856, 44877 నెంబర్ల పాలిసీలు పోయినట్లు నోటీసు వచ్చినందున యీ ప్రకటన తేదీ లగాయతు 30 దినముల లోగా ఆక్షేపణలు దాఖలు కానియెడల, డూప్లికేటు పాలిసీ జారీ చేయబడునని తెలియపర్చడమైనది.

(సం) డివిజనల్ మేనేజరు, చక్రధరపూరు.

భారత రాష్ట్రపతి పేరిట, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ తో, సదరన్ పోలీసు.

తాత్కాలిక నాలు పాయింటు పైన, మెయిల్ కార్యాలయాలు ఉద్యోగము లకు రిక్రూట్ మెంటు.

29, డిసెంబరు 1964 తేది ప్రతికలో పై ఉద్యోగములకు పూర్తి చేసిన దరఖాస్తులను అందుకొనుటకు ఆఖరు తేది **10 ఫిబ్రవరి 1965** గా ప్రకటించబడినది. కాని ఇప్పుడు సదరు తేది **29 జనవరి 1965** గా సవరించబడినదని గమనించ గోరడమైనది.

SEC I

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ క్రిట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావాచారోడ్, బొంబాయి-1.

స్టైయిట్స్/మద్రాస్

S.S. "మహమ్మది"

పై నౌక ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్విటన్‌హాం మరియు పినాంగుల నుండి నాగపట్నము నకు **25-1-65** ఉ॥ 7 గం॥లకు, మద్రాసునకు **26-1-65** ఉ॥ 7 గం॥లకు చేరగలదు. నౌక రేవు తాకగానే ప్రయాణీకులు దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు నార్తుక్వేలో దింపబడుదురు.

S.S. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

తేది **9-2-65** న మద్రాసు నుండియు, తేది **10-2-65** న నాగపట్నం నుండియు పై నౌక యిప్పుడు బయలుదేరును. ఇతర వివరాలకు ఏజెంట్లతో సంప్రతించండి.

ఏజెంట్లు :
కే.పి.పి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో.,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: 'SHIPINDIA'

వండకశాల, నాగపట్నము.
ఫోన్: 72 తంతి: 'SHIPINDIA'

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జనవరి 17 వ తేదీన సికింద్రాబాద్‌లో మైర్ల రిటిడింగ్ కర్మాగారానికి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ టి. వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్సు చైర్మన్ శ్రీ టి. ఎస్. రాజం రిటిడింగ్ విధానమును పరిశీలిస్తున్నారు.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

ఉత్తర కూర్గు డివిజన్, మార్కారా
నెం. SAS. 40-830/63-64/11-1-65

టెండరు నోటీసు

ఉత్తర కూర్గు, డివిజన్, మార్కారకు చెంది, యీ క్రింద వివరించినట్టి నలుకుదుకు విక్రయించిన కూపులలో (గుర్తింపబడిన చెట్లు) కలపను కొనుగోలు చేయుటకై సీలువేసిన టెండర్లు, డివిజనలు ఫారెస్టు ఆఫీసరువారిచే గాని వారిచే అధికారము పొందిన వారిచే గాని 23, జనవరి 1965 శనివారము సా॥ 4 గంటలవరకు అందుకొనబడును.

షెడ్యూలు

క్రమ సం.	కూపు పేరు		మహారు సర్వేనెంబరు ఎకరములు	చెట్ల సంఖ్య	మహారు వంద మీటరులు
భాగమండల రేంజి					
1.	మినం తేరి కూపు	IX	100	530	19942
2.	—,,—	X	100	289	7671
3.	—,,—	XI	100	363	12827
4.	—,,—	XIII	100	285	13693
5.	—,,—	XIV	100	365	19020
6.	—,,—	XV	100	443	14348

వడగొట్టు కూపులను యెన్నుకొనుటకు 14-9-64 తేది గల తిరుగు అమ్మకము నోటీసు షరతులు యీ క్రింది షరతుల వివరణతో యిదివరకు వలెనే వుండగలదు.

పాల్సెన్సీ సర్టిఫికేటు అవసరము లేదు.

ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము రు. 2000 నుండి రు. 4000 వరకు వుండును. టెండరుఫారము డివిజనల్ ఫారెస్టు, ఆఫీసరు, ఉత్తర కూర్గు డివిజన్, మార్కారా వారినుండి పని దినములలో పొందవచ్చును. ఇతర వివరములకు క్రింది సంతకముదారునకు దరఖాస్తు చేయవలెను.

ఉత్తర కూర్గు డివిజన్, మార్కారా } (సం) అబ్దుల్లా షరీఫ్, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు.

రేణిగుంట పంచాయతి - టెండరు నోటీసు

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, రేణిగుంట పంచాయతీకి సంబంధించిన ఈ క్రింద తెలుపబడిన పనులు చేయుటకు అనుభవముగల కంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేసిన టెండర్లు 30-1-65 తేది సాయంత్రము 3 గంటలవరకు పంచాయతీ ఆఫీసులో ఈ క్రింద సంతకము చేసిన వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తీసికొనబడును. టెండర్లు అదే రోజున 4-30 గంటలకు పంచాయతీ ఆఫీసులో తెరువబడును. టెండర్లు వేయువారు క్రింద తెలుపబడిన ధరావత్తు చెల్లించి సదరు రసీదును టెండరుతో జతపరచవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పరుపు నెం.	పని యొక్క పేరు	యెస్టిమేటు మొత్తం	ధరావత్తు
		రు. పై	రు. పై.
1.	పెరుమాళ్ నాయక్ వీధికి మెటలు వేయుట	1250-00	62-50
2.	సంత రోడ్డుకు మెటలు వేయుట	1200-00	60-00
3.	ఓవర్‌హెడ్ ట్యాంకికి విద్యుత్ మోటరగునవి వేయుట	2000-00	100-00

రేణిగుంట తేది 18-1-65 } (సం) జి. వెంకటేశన్, ఎక్సిక్యూటివ్ ఆఫీసరు, రేణిగుంట పంచాయతి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీ శాఖ

డివిజన్ - జన్నారం జిల్లా - అదిలాబాదు

వేలం ప్రకటన

ఈ దిగువ సుదహరించబడిన ప్రభుత్వ కలప డిపోలు యందు నిలువచేయబడియున్న కలప లాట్లు యీ దిగువ సుదహరించిన విధముగా శ్రీయుత అటవీశాఖాధికారి, జన్నారంగారిచే లేదా వారిచే నియమితులైన మరి ఏ అధికారిచే పైనను బహిరంగవేలములో విక్రయించబడును. వివరములకు అటవీ శాఖాధికారి కార్యాలయమునుండి పోస్టుద్వారాగావి, వ్యక్తిగతముగా కావి పొందవచ్చును.

క్రమ సంఖ్య	డిపో యొక్క పేరు	కలప వివరములు	వేలము యొక్క తేది మరియు సమయము
1.	ప్రభుత్వ అనుబంధ కలప డిపో, మంచిర్యాల	1. టేకు దూలములు 340 ఘ. మీ. లేక 10,000 ఘ. అ.	28-1-1965 12 గం. మధ్యాహ్నము
		2. టేకు పైజులు 12 ఘ. మీ. లేక 360 ఘ. అ.	
2.	ప్రభుత్వ కలప డిపో, జన్నారం	1. టేకు దూలములు 830 ఘ. మీ. లేక 25,000 ఘ. అ.	29-1-1965 10 గం. ఉదయము మొదలైన వరకు మగుచో అనుబంధ తేదీల యందు.
		2. టేకు పైజులు 650 ఘ. మీ. లేక 20,000 ఘ. అ.	
		3. అంపపు పాట్టు 300 లారీలలోడు	

(సం) ఆర్. కృష్ణారావు, అటవీ శాఖాధికారి, జన్నారం.

మచిలీపట్నం మునిసిపాలిటి

ప్రకటన

1965-66 సం॥ రము నకు అనగా తేదీ 1-4-65 నుండి 31-3-66 వరకు పుర పాలక సంఘం తాలూకు కాయకూరల బజారు, చేపలబజారు, కబేళాలు వగైరాలు తదితర అంశములలో వీజు వసూలుచేసుకొను హక్కు, మాంసపు దుకాణములు, పార్కులలో అల్పాహార విక్రయశాలల, పార్కుప్రవేశముల జాళువాలను మొదలగువాటి గత్తరు 11-2-65 గురువారం ఉదయం 10-30 గంటలకు అవసరమైన దుమదల తదుపరిరోజులలో మునిసిపల్ ఆఫీసులో కమిషనరు గారివద్దగాని లేక వారిచేత అధికారముపొందిన వారిచేగాని బహిరంగముగా వేలం చేయబడును. షరతులు వగైరాలు వివరములకు మునిసిపల్ ఆఫీసులో 0-25 నయాపైసలు చెల్లించి అమ్మ వేలం నోటీసు ప్రతిని పొందవచ్చును.

(సం) హరిశంకర్,
కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రకటన

దిగువ షెడ్యూలులో పేర్కొనబడిన ప్రాంతంలో 1965 మార్చి 25, 26, 27 వ తేదీలలో ఉదయం 6 గంటలనుంచి రాత్రి 8 గంటలవరకు సముద్రంపైపు ఫిరంగికాల్పుల అభ్యాసం కొనసాగించడానికి అధికారం ఇస్తూ, 1949-వ సం॥పు సముద్రంపైపు ఫిరంగి కాల్పుల అభ్యాసచట్టం (1949 వ సం॥ పు 8-వ కేంద్రచట్టం) (1)వ సబ్ సెక్షను క్రింద తాను ఒక ప్రకటనను, ఆంధ్రప్రదేశ్ గెజెటులో ఈ ప్రకటన ప్రథమంగా ప్రకటించబడే తేదీనుంచి రెండు నెలలుముగిశాక, జారీ చేయరలచిన్నట్లుగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు పై చట్టం 3-వ సెక్షనులోని (2)వ సబ్ సెక్షను క్రింద ఇందుమూలముగా నోటీసు యిస్తున్నారు :

షెడ్యూలు

సముద్రంపైపు ఫిరంగి కాల్పుల అభ్యాసానికి అనుమతించబడిన సముద్రప్రాంతములోని భాగం, దానికి ఆనుకొనివున్న తీరప్రాంతం :—

(అ) భూ ప్రాంతం :

విశాఖపట్నం—2, మహారాణి పేటలోని కోస్తాబ్యాటరీలోపలగల భూప్రదేశం పూర్తిగా

(ఆ) సముద్రప్రాంతం : పశ్చిమాన

విశాఖపట్నం బ్యాటరీవద్ద 17° 42' 03'' అక్షాంశ. 83° 18' 24'' రేఖాంశల సంగము బిందువునుంచి నైరుతిదిశగా 17° 41' 30'' అక్షాంశ, 83° 18' 17'' రేఖాంశల సంగమబిందువువరకు గీసిన సరళరేఖ.

దక్షిణాన : 17° 41' 30'' అక్షాంశ, 83° 18' 07'' రేఖాంశల సంగమబిందువు నుంచి 17° 30' 30'' అక్షాంశ, 83° 18' 07'' రేఖాంశల సంగమబిందువువరకు గీసిన సరళరేఖ.

తూర్పున : 17° 30' 30'' అక్షాంశ, 83° 18' 07'' రేఖాంశల సంగమ బిందువు నుంచి 17° 34' 04'' అక్షాంశ, 83° 30' 18'' రేఖాంశల సంగమబిందువు వరకు గీసిన సరళరేఖ.

ఉత్తరాన : 17° 34' 04'' అక్షాంశ, 83° 30' 18'' రేఖాంశల సంగమ బిందువు నుంచి 17° 46' 04'' అక్షాంశ, 83° 32'' 04'' రేఖాంశల సంగమబిందువువరకు గీసిన సరళరేఖ.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉత్తర్వులతో, ఆయన పేరిట)
సయ్యద్ హషిమ్ ఆలీ,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.

ప్రపంచ సమైక్యతకు జాన్సన్ విజ్ఞప్తి: విదేశాలకు సహాయంపై అభయం

అధ్యక్షునిగా అధికార ప్రమాణ స్వీకారం : ఉపాధ్యక్షునిగా హంఫ్రీ పదవీ స్వీకరణ

వాషింగ్టన్ జనవరి 21 !

లిండన్ బైనీ జాన్సన్ నిన్న అమెరికా 36 వ అధ్యక్షునిగా అధికార ప్రమాణ స్వీకారం చేస్తూ ప్రపంచ సమైక్యతకు విజ్ఞప్తి చేశారు. అమెరికా రాజ్యాంగ రక్షణకు అవిరళ కృషి చెయ్యగలనని ఆయన వక్కాణించారు. శ్రీ హుబర్టు హంఫ్రీయో హంఫ్రీ ఉపాధ్యక్షుడుగా నియమితులైనారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ శ్రీ జాన్సన్‌కు పంపిన అభినందన సందేశంలో ఆయన (జాన్సన్) పదవీకాలంలో ప్రపంచశాంతికై భారత్, అమెరికాలమధ్య స్నేహ సహకారాలు వృద్ధినొందగలవనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

రివాల్వర్‌గుండ్లకు దెబ్బతినని గాజు తెరల మధ్య నిలుచుని జాన్సన్ నూతన అధ్యక్షుని హోదాలో ప్రసంగించారు.

5000 మందికి పైగా పోలీసులు, సి. ఐ. డి. లు పైనికులు వాషింగ్టన్ అంతటా రక్షణ కార్యక్రమంలో నిమగ్నమై వున్నారు.

తల్లియిచ్చిన బైబిల్

ప్రమాణస్వీకారానికి జాన్సన్ 1952 లో తనతల్లి యిచ్చిన బైబిల్‌ను ఉపయోగించారు. నాలుగుసంవత్సరాలక్రితం ఉపాధ్యక్షునిగా ఈ బైబిల్‌తోనే అధికార ప్రమాణస్వీకారం చేసివున్నారు.

1963 నవంబర్ 22 వ తేదీన కెనెడీ డల్లాస్‌లో హత్యగావించబడిన కొలది నిమిషాలకు అంతరాలకు ఉపాధ్యక్షుడుగా వుంటున్న జాన్సన్ అధ్యక్షునిగా అధికార ప్రమాణస్వీకారం చేశారు. కెనెడీ కళేబరాన్ని వాషింగ్టన్‌కు తీసుకొని పోబడుతున్న విమానంలోనే ఆ ప్రమాణ స్వీకరణోత్సవం జరిగింది.

అమెరికా కాంగ్రెస్ సభాభవనం నుంచి జాన్సన్, హంఫ్రీ కేబినెటుంబాలు అధికారప్రమాణ స్వీకరణను తిలకించినవి.

ప్రభుత్వసభ్యులు, సుప్రీంకోర్టు జడ్జీలు, కాంగ్రెస్ ఉభయసభల సభ్యులు, దౌత్యప్రతినిధులు, ఇతర ముఖ్య అమాత్యులూ కూడా హాజరైనారు.

కెనెడీ సతీమణి జాక్వెలిన్ కెనెడీని జాన్సన్ దంపతులు ఈ వుత్సవాలకు ఆహ్వానించారు కాని ఆమె తనయుర్దరు పిల్లలతో న్యూయార్క్‌లోనే వుండగలనని చెప్పారు. టెలివిజన్‌లో ప్రమాణోత్సవ శోభను చూచారు.

అధ్యక్షుడు జాన్సన్ తన ప్రసంగంలో ఈ తరంలోనే దారిద్ర్యాన్ని, అధర్మాన్ని నిర్మూలించగలమన్నారు. ద్వేష విధ్వంసకర భావాలకు స్వస్తి చెప్పవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రపంచంలో అందరికీ సుఖ సౌభాగ్యాలకు వీలుచాలు వున్నవని అన్నారు.

అమెరికాలో అధ్యక్షపదవీ కాలం నాలుగు సంవత్సరాలు. ఇతరులకు చెందిన దానిలో అణువైనా అమెరికాకు అవసరంలేదని శ్రీ జాన్సన్ వక్కాణించారు. విచక్షణ, ఇతర సాంఘిక దురాచారాలు నిర్మూలించి మహోన్నత సమాజాన్ని నిర్మించగలమనే ఆశాభావాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు :

" ఈ భాగ్యభూమిలో దారిద్ర్యానికి తావు లేదు. పన్నుశ్యామంపైన ఈ సీమలో పిల్లలు ఆన్నార్తులు కారాదు. కష్టపెట్టి ప్రమాదములు వివారిణదంలో ప్రసిద్ధి చెందిన మనం పారుగుదేశాల బాధను, వ్యధలను తీర్చివేయాలి. ఈ విజ్ఞానసీమలో యువకులు విద్యావంతులు కావాలి.

విదేశ వ్యవహారాలు

"వ్యక్తి స్వాతంత్ర్యానికి అమెరికా వెలుగు బాట చూపింది, చూపుతుంది.

"మారుతున్నకాలంలో, మారుతున్న ప్రపంచంలో మన ప్రజల ఆశయ ఆదర్శాలు విశ్వాసాలు మారక నిశ్చలమై వుండాలి. సమస్త మానవజాతిని మనం ఉత్తేజపరచాలి.

"కుజ గ్రహానికి పోతున్న రాకెట్‌లో వున్నట్లుగా భావించి మన ప్రపంచం వ్యవహారాలను ఆలోచించాలి. అద్భుతమనిచూస్తే భూమండం వ్రేలాడుతున్న గోళంగా కన్పిస్తుంది.

"మన్కంటి భూగోళంపై మనమెల్లరము సహయాత్రికులము. ఒకరిలో మరొకరికి పరిచయం, ప్రపంచకాలంలో చూస్తే క్షణికమే.

"ప్రపంచం సమైక్యంగా వుండాలి. క్షణభంగురమైన ఈ జీవితంలో ఒకరినొకరు ద్వేషించడం, ధ్వంసం చెయ్య యత్నించడం ఎంత అవివేకం.

ఒకరిపై ఒకరు ఆధిపత్యానికి ప్రయత్నించడమనే అందరూ ప్రకృతిని వశంచేసుకొనేందుకు యత్నించే అవకాశాలు చాలినన్ని ఉన్నవి.

జాన్సన్, హంఫ్రీల అధికార ప్రమాణ స్వీకరణానంతరం కెన్నెడీవేదికా ఆవెన్యూలో కనిపిని ఎరుగని ఆనందప్రదమైన పెరెడ్ జరిగింది.

నల్లటి విమోసిన్ కార్లలో ప్రముఖులు వెళ్లినారు. 150 వాద్యబృందాలు, మార్చింగ్ బ్యాండ్‌బట్టలు, అలంకార శకటాలు, సంప్రదాయసిద్ధమైన దుస్తులలో రెడ్ ఇండియన్‌లు పెరెడ్‌లో పాల్గొన్నారు.

పెరెడ్‌ముందు అధ్యక్షునికారు ఉన్నది. రివాల్వర్, తుపాకిమొదలైన వాటి పేల్పులకు దెబ్బతినని స్పెక్సిగాజులూ ఆ కారుకుకలదు. కారువెంట మోటారుసైకిళ్లపై పోలీసు వెళ్ళారు. ఆ సిమ్మట హంఫ్రీకారు కలదు.

అధ్యక్ష ఉపాధ్యక్షులకు బారులు తీరినిలచిన జనం జేజేలు పలికింది.

బందరు రేవు అభివృద్ధి

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : మచిలీపట్నం రేవు అభివృద్ధికి శీఘ్ర చర్యలు తీసుకోవలసిందని కోరుతూ ముఖ్యమంత్రికి కృష్ణాజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు మండలి వెంకట కృష్ణారావు ఒక విజ్ఞాపికను సమర్పించారు.

ఈ రేవు అభివృద్ధి విషయం బొత్తిగా నిర్లక్ష్యంచేయబడుతోందనీ, 22 లక్షలు ఖర్చుపెట్టి కొత్తవార్ఫు నిర్మాణం వగైరా చేయాలని 1963 ఏప్రిల్‌లో జరిగిననిర్ణయం ఇంతవరకూ ఎంతమాత్రం అమలు జరగలేదనీ ఆయన ఈ విజ్ఞాపికలో తెలియజేశారు:

మచిలీపట్నం రేవులో ఇప్పుడు రోజుకు వెయ్యిటన్నుల సరుకునుమాత్రమే ఓడలకు ఎక్కించగల వీలువున్నది. ఇది గిట్టుబాటు కాదని ఓడలవారు ఈ రేవులో లంగరు వేయటానికి వెనుదీస్తున్నారు. ఇందువల్ల ఈ యేడాది ఏప్రిల్‌నుంచి ఇనుపఖనిజం ఎగుమతికి ఈ రేవును వాడరాదని భారతఖనిజాలు, లోహాల వ్యాపారసంస్థ నిర్ణయించినట్లు కనపడుతోంది. ఇది చాలా నష్టదాయకం.

అందువల్ల వెంటనే ప్రభుత్వం ఈ దిగువ పనులకు ఉపక్రమించి ఈ రేవుద్వారా వ్యాపారంగట్టిపెంచడానికి సముద్రంలో మీటు నిలవడానికి వీలుగా 100 లంగరు గ్రహయాన్ని కట్టించాలి. వార్ఫుదగ్గరనుంచి అక్కడికి రోడ్డు వేయించాలి. కడవకొలను, నలుదిక్కు తొలంది, జూనియర్ ప్రభుత్వాలు, కాలేజీల రేవులో పడివున్న రబ్బరు దిబ్బలను ఇక్కడికి తెప్పించి పనిచేయించాలి. 1963 మే 21 వచ్చి, వాడుకలేకుండా పడివున్న వైర్లెస్ పరికరాలనుకూడా వాడుకలోకి తీసుకురావాలి.

ఈ రేవు అభివృద్ధి విషయం బొత్తిగా నిర్లక్ష్యంచేయబడుతోందనీ, 22 లక్షలు ఖర్చుపెట్టి కొత్తవార్ఫు నిర్మాణం వగైరా చేయాలని 1963 ఏప్రిల్‌లో జరిగిననిర్ణయం ఇంతవరకూ ఎంతమాత్రం అమలు జరగలేదనీ ఆయన ఈ విజ్ఞాపికలో తెలియజేశారు:

మచిలీపట్నం రేవులో ఇప్పుడు రోజుకు వెయ్యిటన్నుల సరుకునుమాత్రమే ఓడలకు ఎక్కించగల వీలువున్నది. ఇది గిట్టుబాటు కాదని ఓడలవారు ఈ రేవులో లంగరు వేయటానికి వెనుదీస్తున్నారు. ఇందువల్ల ఈ యేడాది ఏప్రిల్‌నుంచి ఇనుపఖనిజం ఎగుమతికి ఈ రేవును వాడరాదని భారతఖనిజాలు, లోహాల వ్యాపారసంస్థ నిర్ణయించినట్లు కనపడుతోంది. ఇది చాలా నష్టదాయకం.

అందువల్ల వెంటనే ప్రభుత్వం ఈ దిగువ పనులకు ఉపక్రమించి ఈ రేవుద్వారా వ్యాపారంగట్టిపెంచడానికి సముద్రంలో మీటు నిలవడానికి వీలుగా 100 లంగరు గ్రహయాన్ని కట్టించాలి. వార్ఫుదగ్గరనుంచి అక్కడికి రోడ్డు వేయించాలి. కడవకొలను, నలుదిక్కు తొలంది, జూనియర్ ప్రభుత్వాలు, కాలేజీల రేవులో పడివున్న రబ్బరు దిబ్బలను ఇక్కడికి తెప్పించి పనిచేయించాలి. 1963 మే 21 వచ్చి, వాడుకలేకుండా పడివున్న వైర్లెస్ పరికరాలనుకూడా వాడుకలోకి తీసుకురావాలి.

క్రీడారంగం

సికిందరాబాద్‌లో రైల్వే వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

హైదరాబాద్, జనవరి 20: సికిందరాబాద్‌లోని బోయిగూడా రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో నేడు ప్రారంభమైన అంతర రైల్వే సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మొదటిరోజున దక్షిణ రైల్వే 15 పాయింట్లతో ఆధిక్యత వహించి వున్నది.

అగ్నియ రైల్వేకు 11 పాయింట్లతో కేంద్ర రైల్వేకు (నిలుచ పోటీలు) 10 పాయింట్లు వచ్చినవి.

సికిందరాబాద్ డివిజనల్ మేనేజరు పెంటేల్ వి. సుందరరాజన్ ఈ పోటీలను ప్రారంభించారు.

మాస్కోకు భారత్ టేబుల్ టెన్నిస్ జట్టు

న్యూఢిల్లీ, జనవరి 20 : మాస్కోలో జరిగే అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొనేందుకు నలుగు సభ్యులకల భారతజట్టు జనవరి 23 వ తేదీన బొంబాయి నుంచి బయలుదేరి వెడుతున్నది. ఈ జట్టును మొదట ఎన్నుకోబడిన జె. సి. వో రాలను వస్తుతం రష్యా వెళ్ళతానన్నారు.

ఇతరభారతజట్టులో (కింది వారుండగలరు: దివన్ (మహారాష్ట్ర)). భోజ్ (మహారాష్ట్ర)), షౌకత్ పాయత్‌ఖాన్ (ఆంధ్రప్రదేశ్), పి. ఆర్. ఇలాకర్ (నాన్ ప్లేయింగ్ కెప్టెన్, మేనేజర్),

రోవర్ కప్ ఫుట్ బాల్

బొంబాయి, జనవరి 20 : నేడిక్కడ రోవర్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో బెంగుళూరు జట్టు మద్రాసు ఇంజనీరింగ్ గ్రూపు గోవా టీము వాస్కో ఫుట్ బాల్ క్లబ్బును అతికష్టంపై 2-0 గోలులో ఓడించి సెమీఫైనల్ రౌండ్‌లో ప్రవేశించింది.

ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ సంఘం

పునర్నిర్మాణ కృషి

విజయవాడ, జనవరి 19 : ఆంధ్రదేశంలో వెయిట్ లిఫ్టింగ్ ప్రగారమునకు కృషిచేసిన (మనుజులలో ఒకరైన శ్రీ కొల్లి రంగదాసు [illegible]

మంత్రి శ్రీ యం. ఆర్. ఆ ప్పా రావు ప్రెసిడెంటుగాను శ్రీ చెన్నుపాటి రామకోటయ్య [illegible] వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ పునరుద్ధరణ వచ్చింది. కాని శ్రీ చెన్నుపాటి రామకోటయ్య కాంధర్మము వలన, అసోసియేషన్‌లేని కారణమున ఆంధ్రనుండి మన వ్యాయామ వేత్తలు జాతీయ పోటీలలో పాల్గొనుటకు అవకాశము లేకుండా పోయినది. [illegible] మంటలను వెయిట్ [illegible] కొన్ని ఆంధ్ర [illegible] యున్నది. ఈ కొరకు [illegible] ఆంధ్ర వ్యాయామ వేత్తలను పిల్చారా పనులలోను, ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ పునర్నిర్మాణము కొరకు కృషి జరుపబడుచున్నది. అసోసియేషన్‌కు కార్య నిర్వాహక కార్యక్రమము నిమ్మకొనుటకు తే. 24-1-65 మధ్యాహ్నం 1 గంటకు విజయవాడ, గాంధీనగరము నందున్న [illegible] జి. బి. ఎస్ అసోసియేషన్ భవనములో (రైల్ మిల్లర్సు అసోసియేషన్ బిల్డింగ్ ఎదురుగా రాజగోపాలపేట దగ్గర) సర్వసభ్య సమావేశము జరుగును. ఆంధ్ర దేశమునందలి వ్యాయామ వేత్తలు అందరు సమావేశములో పాల్గొని అసోసియేషన్‌ను నిలిపి మొనరింపకనిర్వహరుగా ప్రార్థించు చున్నాను.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 21 : "కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ" ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	100/105
2. దస్తి జొన్నలు	68/72
3. పచ్చ జొన్నలు	58/66
4. పసుపు	148/168
5. కందులు	
6. ఎర్రకందులు (చిన్నవి)	
7. పెసలు	90/95
8. మినుములు	65/74
9. శనగలు	
10. తవగలు	168/170
11. ఉలవలు	50/59
12. తెల్లనువ్వు	46/60
13. మిర్చి	190/220
14. చింతపండు	90/105
15. ఉల్లిగడ్డ	18/21.25
16. గోధుమలు	
17. ఎర్రగోధుమలు	
18. మక్కగోధుమలు	
19. కుసుమలు	90/93
20. నువ్వులు	150/185
21. ఇలాతి పలుకు చిన్నది	98/108
22. ఇలాతి నువ్వు పెద్దది	130/140
23. ఆముదాలు	89/90
24. వత్తి గింజలు	50/60
25. మంచినూనె	
26. పెద్ద కందినువ్వు	150
27. చిన్న కందినువ్వు	140
28. మిణనువ్వు	96
29. [illegible]	134
30. శనగనువ్వు	
31. సిరిశనగనువ్వు	127/148
32. లంక నువ్వు	
33. ధనియాలు	155/175
34. ఇలాతికాయ	95/100

వెండి మార్కెట్

హైదరాబాద్, జనవరి 21: నమ్మదాల రామచెట్టిగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 265—00
2. వెండి 10 గ్రాములు రు. 2—70

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 21 :

వెండి కిలోగ్రాం	రు. 274.00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. 2.77
స్థానిక (దావక) వెండి (12 కి.గ్రా.)	రు. 266.00
చిల్లరధర	రు. 2-70

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములకు రేటు రు. 230-00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాం.

బోల్డు సుపీరియర్ కోడైవలాటి	రు. 96.00
ఆముదం (100 కిలో గ్రాం)	
తిరువత్తూరు	రు. 210.00
కొబ్బరినూనె	
క్విలన్ యం. యస్.	రు. 59.00
ఆలెప్	రు. 58.00
రాజా	రు. 53.00
వేరుశెనగ పిండి	
(—)72కిలోగ్రాముల బస్తా	రు. 34.00

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, జనవరి 23

హైదరాబాదు - ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం 7-30 వి. లక్ష్మి 7-45 ఖ్యాలీ, నాట్ 8-15 విజయవాడ వలె.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-15 బి వలె 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల సంగం 1-30 స్వరవల్లరి 2-00 నుగల సంగీత్ 2-20 జవాల్‌వవాల్ 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 బాలానందం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వలె 7-15 బి వలె 7-30 చిత్రసీమ 7-45 న్యాయం నాటిక 8-00 బి వలె 8-20 (పసంగం (ఉర్దూ) 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాదు - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్త

ప్రభుత్వపత్రాల 'తస్కరణ': ప్రతిపక్షంపై ఆరోపణ

మైసూర్ శాసనసభలో మంత్రి ప్రకటనపై నానారభస: ఎస్. ఎస్. పి. సభ్యుని బహిష్కృతి

('ఆంధ్రపత్రిక' విశేషం)

బెంగుళూర్, జనవరి 20 :

మైసూరు మంత్రివర్గంపై ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానాన్నిగురించి శాసనసభలో మూడురోజులుగా జరుగుతున్న చర్చ నేడు నానాగందరగోళంగా తయారైంది.

ఈ సందర్భంలో సభాపతి శ్రీ వైకుంఠబాలిగ, సంయుక్తసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ లక్కప్పను సభనుంచి బహిష్కరించి వేయవలసినదిగా ఆదేశించారు.

ఇంతరంగికశాఖమంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్ శాసనసభలో ఒక ప్రకటనచేస్తూ, ప్రతిపక్షసభ్యులు, ప్రభుత్వ పత్రాలు క్రమంగా సంపాదించినట్లు ఆరోపించారు.

ఈ గందరగోళాన్ని పురస్కరించుకొని సభాపతి శ్రీ బాలిగ, ప్రతిపక్షానికి చెందిన ఒక సభ్యుణ్ణి సభనుంచి వెళ్లిపోవలసినదిగా ఆదేశించారు. అయితే సభావిధుల్ని అనేయంగా ప్రవర్తించటంగాని, లేదా సభను అగౌరవపరచటంగాని ఆ సభ్యుని అభిప్రాయంకాదని ప్రతిపక్షం సభావతికి పదేపదే విన్నవించుకున్నందుమీదట, ఆ సభ్యుణ్ణి తిరిగి సభలో ప్రవేశించటానికి ఆయన అనుమతించారు.

ప్రభుత్వం, రక్షణానికి ద్రవ్యాన్ని బంగారాన్ని వసూలు చేసినమేరకు (అయిదుకోట్ల రూపాయలు) ప్రతిక్షంవారు. జాన్పుల, రాగులను సేకరించమని అంతరంగిక శాఖామంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్, సవాలుచేసినప్పుడు సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. వారట్లా వేసేటట్లయితే, తనజేబులోనుంచి రు 20 వేలు వెల్లిస్తానని ఆయన చెప్పారు. గత సంవత్సరం బీజాపూర్‌లో స్వర్ణరుతులాభారం కార్యాన్ని సమాచార చిత్రంగా తీయటానికి రు 20 వేలు ఖర్చు చేయబడ్డది.

ప్రభుత్వం, యీ సమాచారము దురాలోచనిదనీ, ఆ సమాచార చిత్రం కాంట్రాక్టును ముఖ్యమంత్రి బంధువుకు ఒకరికి ఇస్తిందనీ ప్రతిపక్షం వారు ఆరోపించారు.

శ్రీ పాటిల్ విషయంపై తమ తమ అభిప్రాయాలను తెలపటంకోసం చాలామంది ప్రతిపక్ష సభ్యులు లేచి నిలబడి గొడవ ప్రారంభించారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ శివప్ప మాట్లాడుతూ ప్రభుత్వం ఆ మొత్తాన్ని వ్రణలను నిర్వరించి వసూలు చేసిందన్నారు.

మంత్రి చేసిన విమర్శనాత్మక ప్రకటనకు అనుగుణంగా లేదని శ్రీ ఎస్. ఎస్. కృష్ణా (ఎస్. ఎస్. వి) అభ్యంతరం చెప్పారు.

ఇట్లా అడ్డుపడుతున్నందుకు సభాపతి పెక్కుపర్యాయాలు హెచ్చరించగా, మంత్రి వసంగంలో మధ్యమధ్య కల్పించుకొని మాట్లాడటము, అడ్డుపడటము పార్లమెంటరీ పద్ధతుల్లోనివి. యీ పద్ధతులు ప్రతిపక్షానికి లేవా ? అని శ్రీ శివప్ప ప్రశ్నించారు.

ఇంకో సభ్యుడుగూడా మాట్లాడటానికి యత్నించగా, 'శ్రీ శివప్పకు లాగా మీ కుగూడా చెముడా ?' అని సభాపతి మందలించారు.

దీనికి మరికొందరు సభ్యులు అభ్యంతరం తెలిపారు.

మంత్రి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ప్రభుత్వపత్రాల నకళ్లను ప్రతిక్షం ఎట్లా సంపాదించిందో ఊహించలేకుండా ఉన్నామన్నారు.

వాటిని శ్రీ పాటిల్ పుట్టన్న (పార్లమెంటుసభ్యుడు, కన్నడ దినపత్రిక సంపాదకుడు) దగ్గరనుంచి సంపాదించామని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ లక్కప్ప చెప్పారు. మంత్రి ప్రసంగాన్ని మళ్లీ అడ్డగించటానికి శ్రీ లక్కప్ప యత్నించగా, సభాపతి కల్పించుకొని క్షమార్పణ చెప్పవలసినదిగా కోరారు.

సభ్యులను సంబాళించు కొనవలసినదని సభాపతిదేనని శ్రీ శివప్ప చెప్పగా, సభాపతి బాలిగ, శ్రీ లక్కప్పను సభనుంచి వెళ్లిపోవలసినదిగా ఆదేశించారు.

కొంత సేపైనతరువాత, ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్ప, శ్రీ లక్కప్పను సభనుగాని, సభాపతినిగాని అగౌరవపరచే ఉద్దేశ్యం లేదని విదితం చేసినమీదట సభాపతి, ఆయనను తిరిగి సభకు అనుమతించారు.

30 మంది దుర్మరణం

విషాహారం వల్ల

శ్రీనగర్, జనవరి 21: బందిపూర్ టౌన్‌లో వున్న బిన్‌కోట్ అనే గ్రామంలో విషాహార భోజనంవల్ల ఈనెల 13 న దాదాపు 30 మంది దాకా మరణించినట్లు ఇక్కడకు అందిన వార్తలకుబట్టి తెలుస్తున్నది.

అరోజున వీరంతా రాత్రిభోజనం చేశారని, ఆ తర్వాత వారికి ఏదో జాబ్యం సోకింది. తెల్లవారేప్పటి వాళ్లు చచ్చివున్నారు,

ఈ సంఘటనను గూర్చి దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం వైద్యుల బృందాన్ని పంపించింది.

200 మంది నీగ్రోల అరెస్టు

పెల్మా (అలబామా) జన 21: ఓటర్లుగా నమోదు కావడానికి వచ్చిన నీగ్రోలకుమూమూలు దారికాక వేరేదారిని పరిశీ మాపించగా, ఆ దారిని ఉపయోగించడానికి వారు నిరాకరించగా దాదాపు 200 మందిని పోలీసులుఅరెస్టు చేశారు.

ఈ అరెస్టులు నిన్న జరిగాయి. మొన్న గూడా ఇట్లాగే 67 మందిని అరెస్టుచేశారు.

పెల్మాలోని కోర్టు భవనంలో వున్న పరిశీ కార్యాలయంలో ఓటర్ల నమోదు జరుగుతున్నది. ఆ కార్యాలయానికి దగ్గరగా వున్న ద్వారం మామూలు సింహద్వారం. అదారి గుండా రాదని, నీగ్రోలకు ఈ పరిశీ వేరేదారి చూపించారు. ఆ దారిని ఈ ఉద్యోగించడానికి వారు నిరాకరించారు. మామూలు సింహద్వారాన్ని వదిలిపెట్టే లోపలకు వస్తామంటున్నారు.

నేపాల్ సైన్యానికి అమెరికన్‌ల శిక్షణ

బాట్మాండ్, జనవరి 21 : నేపాల్ సైన్యానికి శిక్షణ ఇచ్చేందుకుగాను 17 మంది అమెరికా సైనిక నిపుణులు నిన్న ఇచ్చటకు చేరుకున్నారు.

వీరు "నిగ్రల్స్" లోను, 'శకట సంరక్షణం'లోను నేపాల్ సైన్యానికి శిక్షణఇస్తారు.

గోవాకు కొత్త లెఫ్టినెంట్ గవర్నర్

న్యూఢిల్లీ, జనవరి 20: రాష్ట్రపతి కార్యదర్శిగా వుంటున్న శ్రీ ఏ. ఆర్. దాస్నీను గోవాకు లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమించనున్నట్లు తెలియవస్తున్నది. ఈ విషయమై త్వరలోనే అధికార ప్రకటన జరగగల దని తెలుస్తున్నది.

'రాజీనామా చేయమని ప్రధాని కోరలేదు'

ఒరిస్సా ముఖ్యమంత్రి ప్రకటన : నివేదికకు సమాధానం పంపనున్నట్టు వివరణ

భువనేశ్వర్, జనవరి 21 :

తనపై వచ్చిన ఆరోపణలను పరిశీలించిన కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నివేదికప్రతితోపాటు ప్రధాని శ్రీ శాస్త్రి లేఖ ఈనెల 18-వ తేదీన తనకు అందినదనీ, తాను ఇంతవరకు ప్రధానికి సమాధానం పంపలేదనీ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ విషయమై ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విన్న ప్రశ్నలో చేసిన ప్రకటనను ఆయనదృష్టికి కొవిరాగా ఒరిస్సా ముఖ్యమంత్రి పై విధంగా వ్యాఖ్యానించారు.

మరోప్రశ్నకు సమాధానం చెబుతూ, తాను రాజీనామా రాష్ట్రగవర్నర్‌కు కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డుకు కాని పంపలేదని, "రాజీనామా చేయవలసిందిగా ప్రధాని నన్ను కోరలేదు" అని శ్రీ మిత్రా అన్నారు.

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘ నివేదికలో ప్రస్తావితమైన అంశాలకు తాను సమాధానం పంపగలనని శ్రీ మిత్రా అన్నారు. అయితే అది ఎప్పుడు పంపేదీమాత్రం ఆయన చెప్పలేదు.

నివేదికపట్ల పట్నాయక్ వ్యతిరేకత

ఢిల్లీలో నిన్న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆరోపణలకు శ్రీ పట్నాయక్ సమాధానం పంపనని కేంద్రమంత్రివర్గ ఉపసంఘం నివేదికపై ఆయనకు వేరే అభిప్రాయాలున్నాయనీ, దానిలో ఆయన ఏకీభవించడంలేదని ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

ప్రశ్న:—శ్రీ పట్నాయక్‌పై ఏ విధమైన చర్య గైకొంటారు? కాంగ్రెస్ కార్యవర్గం నుండి రాజీనామా చేయవలసిందిగా ఆయనను ఆదేశిస్తారా?

శ్రీ శాస్త్రి:—మీరువేచి చూడవలసి ఉన్నది.

శ్రీ పట్నాయక్‌కుసంస్థతో ప్రత్యక్షసంబంధంలేదనీ, ఆయన పార్టీ సభ్యుడు అనీ, అలాగే కొనసాగుతారనీ ప్రధాని వివరించారు.

ఆయనవిభాగం కొనసాగడంవల్ల, పార్టీకి అది "కళంకం" కాదా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

శ్రీ శాస్త్రి: "పీఠికతో నేని ఉండి ఆరోపణలేమిటో మీరు చూడాలి. వాటిని పరిశీలించనిచో ఏ అభిప్రాయమైనా మీరెలా ప్రకటించగలరు." ఈ ఆరోపణలగురించి తాను "బహుశా త్వరలోనే" సమగ్ర ప్రకటన చేయగలనని శ్రీ శాస్త్రి అన్నారు.

ఒరిస్సా లెజిస్లేచర్‌పార్టీ కొత్త నాయకుని ఎన్నిక విషయమై ప్రశ్నించగా అది పార్టీకే వదలివేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఒకవేళ శ్రీ మిత్రానే ఎన్నుకోవడం జరిగితేనో అని ప్రశ్నించగా, "అప్పుడు వదం నిర్ణయం గైకొంటాం. అయినా అలా జరుగుతుం దనుకోవడం లేదు" అని శ్రీ శాస్త్రి అన్నారు.

కొత్తనాయకుని ఎన్నిక జరిగాకనే నిర్ణయం జరిగితే, ఒరిస్సా శాసనసభ బడ్జెట్ సమావేశాల లోగానే అది జరుగగలదని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

ఈ వ్యవహారాలలో కాంగ్రెస్ పక్షిక వైఖరి అనుసరిస్తున్నదన్న ఆరోపణను ఆయన నిరాకరించారు." అప్పుడమేమైనా జరిగితే, అందుకు తగు ఆధారాలు కనిపిస్తే, ఆ ముఖ్యమంత్రిని తక్షణమే పదవినుండి వైదొలగడమో లేక వ్యయ విచారణకు నిలవడమో చేయవలసిందని కోరడమో చేయగలనని ప్రధానిగా నేను వాగ్దానం చేస్తున్నాను" అని శ్రీ శాస్త్రి అన్నారు.

ముఖ్యమంత్రులపై ఆరోపణల విషయంలో ప్రభుత్వస్థాయిలోను, పార్టీస్థాయిలోను చర్య గైకొనచ్చునని ప్రధాని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర పార్టీలో దేనికైనా చెందినవారైనపక్షంలో రాజీనామా చేయవలసిందిగా కేంద్రం కోరగలదని, అలా ఆయన చేయనిపక్షంలో, రాష్ట్రపతి తన అధికారాలను వినియోగించి ఆరాష్ట్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయవచ్చునని శ్రీ శాస్త్రి వివరించారు.

పాక్ పార్లమెంటు ఎన్నికలు

పాల్గొనడానికి ప్రతిపక్షాల నిర్ణయం

కరాచీ, జన 21: పాకిస్తాన్ పార్లమెంటుకు శాసనసభలకు మార్చిలో జరిగే ఎన్నికలలో పాల్గొనడానికి ప్రతిపక్షాలు సూత్రప్రాయంగా అంగీకరించినవి వచ్చాయి.

జనవరి 25 ఢాక్కాలో అఖిలపక్ష సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో వీరు తుదినిర్ణయం చేసుకుంటారు.

పేరుకరాష్ట్రానికి కొత్తగవర్నరు

ఏ. పి. జైన్‌ను వేస్తారా ?

న్యూఢిల్లీ, జనవరి 21 : పరేకు శ్రీనివాస్ గిరి స్థానంలో శ్రీ ఏ. పి. జైన్‌ను గవర్నర్‌గా నియమించవచ్చునని, శ్రీ గిరిని పైనూరు గవర్నర్‌గా పంపవచ్చునని తెలియవస్తున్నది.

కేరళలో ఎన్నికలు పూర్తి అయినతర్వాత ఈ మార్పులు జరగవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

శ్రీ గిరిస్థానంలో వేరే గవర్నర్‌ను వెయ్యాలని కేంద్రం ఆలోచిస్తున్నదని, కేరళ ఎన్నికలలో ఎవరికీ మెజారిటీరాని పక్షంలో అక్కడ రాష్ట్రపతి పరిపాలనను పొడిగించవలసిన అవసరం కల్గవచ్చునన్న భావమే ఇందుకు కారణమని కూడా అభిజ్ఞులు అంటున్నారు.

ఫర్టిలైజర్ ఫ్యాక్టరీకి నేడే ప్రారంభోత్సవం

బొంబాయి, జనవరి 21 : శుద్ధిచేసిన నత్రజనితో ఫర్టిలైజర్ ఉత్పత్తి ట్రాంబేలోని ఆణుశక్తి కేంద్రం కర్మాగారంలో ప్రారంభమైనది. ఫర్టిలైజర్ కర్మాగారానికి ప్రధాని శాస్త్రి రేపు లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుతారు.

భారతీయ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు స్వయంకృషిలో రూపొందించిన ఈ కర్మాగారం అత్యంత ధార్మికశక్తి సంయుతమైన ద్రవ్యాలనుండి ఫర్టిలైజర్‌ను వేరుపరచే క్రియ పూర్తిగా ఆటోమేటిక్ యంత్రాలసహాయంతో జరుగుతుంది.

పాకిస్తాన్‌లో బర్మా అధ్యక్షుని పర్యటన

కరాచీ, జనవరి 21 : బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్ ఫిబ్రవరి 12 నుండి 18 దాకా పాకిస్తాన్‌లో పర్యటిస్తారు.

హెల్త్, శానిటరీఇన్ స్పెక్టర్ ఉద్యోగాలు రాష్ట్రీయంచేయాలి

మునిసిపల్ చైర్మన్లమండలి కార్యవర్గం తీర్మానాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : మునిసిపాలిటీలలోని శానిటరీ ఇన్‌స్పెక్టరు, జిల్లా పరిషత్తులలోని హెల్త్ ఇన్‌స్పెక్టరు ఉద్యోగాలను రాష్ట్రీయం చేసి, ఒకే పర్వీనుగా ఎంచి, ఒకదాని నుంచి ఇంకోదానికి బదిలీకి అవకాశం కలిగించాలని మునిసిపల్ చైర్మన్ల మండలి ప్రభుత్వాన్ని కోరింది.

ఈ మండలి కార్యవర్గ సమావేశం నేడిక్కడ శ్రీ ముప్పన రామారావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు మహమ్మద్ రహీం తుల్లా, కె. నరసింహారావు, కె. కోటారెడ్డి, పి. ఎస్. గురువారెడ్డి, ఎ. గంగయ్య, టి. ఎస్. ఎస్. రాజు, సి. హెచ్. సూర్యారావు: పి. యజ్ఞ నారాయణ, టి. వెంకటనారాయణ, ఎ. బుర్రయ్య పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగు డైరెక్టరు, మునిసిపల్ శాఖ డిప్యూటీ డైరెక్టరుకూడా పాల్గొన్నారు.

తిరుపతి, రాజేంద్రనగరం మొదలైన కొన్ని మునిసిపల్ కౌన్సిళ్లు జీవితకాలం త్వరలో ముగియనున్నదనీ, వాటి కాలాన్ని పొడిగించి జూన్లో 1 లోగా అన్ని మునిసిపాలిటీలకూ ఎన్నికలు జరిపించాలని మండలి కోరింది.

కూరగాయలు కాపించేందుకూ, స్కూలు భవనాలు కట్టడానికీ మునిసిపాలిటీలకు ఋణాలు, సబ్సిడీలు ఇచ్చేనిమిత్తం వచ్చేబడ్జెటులో కొంత సొమ్ము కేటాయించాలనికోరింది.

కొందరుమంది మేయర్లు, కౌన్సిల్ అధ్యక్షులు, అక్కౌంటెంట్లు, పరిపాలనాధికారి మునిసిపల్బృందాలో జరపాలన్న మునిసిపల్ శాఖ డైరెక్టరు సూచనను ఆమోదించింది.

ఎలక్ట్రిసిటీ చార్జీలను విధి దీపాల విషయంలో తగ్గించాలనీ, ఎలక్ట్రిసిటీ వంటిణీ బాధ్యతను మునిసిపాలిటీలకు అప్పగించాలనీ ప్రభుత్వాన్ని, ఎలక్ట్రిసిటీబోర్డునూ తిరిగి కోరారు.

ఆరోగ్య ప్రవాహకులుగా కొత్తవారిని కాక, సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లనే వేయాలనీ, కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి, దానిని వారికే అప్పజెప్పితే ప్రయోజనకరంగా వుంటుందనీ ఆరోగ్య నిబ్బందిచేసిన విజ్ఞప్తినను ఆమోదించింది.

మూడురోజేడు మునిసిపాలిటీలకు అక్కౌంటెంట్లను నియమించాలనీ, ఈ లోగా పదవులలోని అప్పర్‌డివిజన్ గుమాస్తాలకు రూ. 10/—లు భత్యం ఇవ్వాలనీ, హయ్యర్‌గ్రేడ్ స్టెనోలకు టైపిస్టులకు కూడా రూ10/—లు భత్యం ఇవ్వాలనీ మండలి ప్రభుత్వాన్ని కోరింది.

మునిసిపాలిటీలలోని దిగువ సిబ్బందికి పబ్లిక్‌సర్వీస్ కమీషన్ పరీక్షకు కూర్చునే ప్రొక్షేరియట్, ఇతర ప్రభుత్వ శాఖలలో అప్పర్‌డివిజన్ గుమాస్తాలుగా వెళ్ళే అవకాశం కలిగించాలనికూడా మండలి ప్రభుత్వాన్ని కోరింది.

శానిటరీ ఇన్‌స్పెక్టర్లకూ, హెల్త్ అసిస్టెంట్లకూ. ఆరోగ్యశాఖలోని ఇతర పెద్ద ఉద్యోగులకూ సి. సి. సి. ఎస్. మర్తించే యోజనకూడా సూచించింది.

ఎల్.ఐ.సి. అన్నిరకాల బీమాకు
జీవిత అగ్ని
మెరైన్ ప్రమాదము
LIC/GN

3rd INTERNATIONAL FILM FESTIVAL OF INDIA, MADRAS

JANUARY 22 to 28, 1965

PROGRAMME FOR THE ENTIRE WEEK OF JANUARY 22 TO 28, 1965

Films in languages other than English will carry sub-titles in English		THEATRE	JANUARY 22	JANUARY 23	JANUARY 24	JANUARY 25	JANUARY 26	JANUARY 27	JANUARY 28
ADVANCE BOOKING ARRANGEMENT	RATES OF ADMISSION	CHILDREN'S THEATRE 3-30 p. m.	No Show	SHE & HE (Japan)	THRONE OF BLOOD (Japan)	TOM JONES (U. K.) APPLIED ART IN SYRIA (Syria-Short)	OKASAN (Japan) *For Adults only*	THE ADVENTURE (Italy)	LIFE OF OHARU (Japan)
From WEDNESDAY the 20th January 1965 Daily 9-30 a. m. to 12 Noon & 3-30 p. m. to 5-30 p. m.	Re. 1 50 Re. 1 00 Re. 0 50	6-30 p. m.	LOWER DEPTH (Japan) AGRICULTURE TODAY IN JAPAN (Japan Short)	WINTER LIGHT (Sweden) DREAM TRIP TO DENMARK (Denmark-Short)	INNOCENT SORCERERS (Poland) The Matter (Poland-Short)	TALE OF THE DON (U. S. S. R.) THIS IS MY LAND (U. S. S. R.)	KNIFE IN THE WATER (Poland)	UMBRELLAS OF CHERBOUGH (France) Le Hari cot (France Short)	I BOUGHT A DADDY (U. S. S. R.) Cyclone (Cuba-Short)
		9-30 p. m.	THE SERVANT (U. K.) *For Adults only*	GAMPRALAYA (Ceylon) FORWARD INTO THE FUTURE (Ceylon Short)	NOBODY WAVES GOODBYE (Canada) KENOJAUK CANNON (Canada Short)	NIRJAN SAIKATE (India) Lahaul & Spiti (India-Short)	BELOVED WHITE MOUSE (G. D. R.) New Life New Building Methods (G. D. R.) (Short)	SHEPHARD KING (Bulgaria) BASNJA (Bulgaria Short)	ONE EVENING'S LOVE (RUMANIA) *For Adults only*
Tickets available only one hour before the show	Re. 1 50 Re. 1 25 Re. 1 00 Re. 0 75 Re. 0 50	SUN THEATRE Daily 3-30 p.m. 6-30 p.m. 9-30 p.m.	DEATH CALLED ENGLECHEN (Czechoslovakia) THE UMBRELLAS (Czech-Short)	SATURDAY EVENING (Yugoslovia) Cow at the Frontier (Yugoslovia-Short)	*For Adults only* WEDDING SWEDISH STYLE (Sweden) Law Machinery of Bridge Building (Denmark Short)	THE SHADOW & THE SEA (U. S. A.) Quebec Sports Pageant (U. S. A.) Short	CAFE FROM THE PAST (Poland) Andalusia's Nights (Morocco-Short)	HARAKIRI (Japan) 1st May in Helsinki (Finland-Short)	BRIDE HAS A MOTHER (U. A. R.) My Lovely Country (UAR) DIARY OF AN ENGINEER 1964 (UAR Short)
From TUESDAY the 19th January 1965 Daily From 9 a. m. to 8 p. m.	Re. 1 87 Re. 1 50 Re. 1 20 Re. 1 00 Re. 0 75	ANAND THEATRE Daily Four Shows Except 22-1-1965 12-30 p.m. 3-30 p.m. 6-30 p.m. 9-30 p.m.	AMERICA, AMERICA (U. S. A.)	THE VISIT (Federal Republic of Germany) Digging for the History of Man & Film which nobody sees. (Federal Republic of Germany-Shorts)	DON'T CRY PETER (Yugoslavia) ONE TWO THREE (HUNGARY) Short	HAMLET (U. S. S. R.) International Court of Justice (U. N.)	TUDOR (Rumania) Romeo & Juliet. (Cuba-Short) *For Adults only*	GUNS AT BATASI (U. K.) Cast in a New Mould (U. K.-Short)	JENOSIK (Czechoslovakia)
From TUESDAY the 19th January, 1965 Daily From 9-30 to 12 Noon 3-30 to 5-30 p.m. 6-30 to 7-00 p.m.	Re. 1 87 Re. 1 50 Re. 1 00 Re. 0 50	ODEON THEATRE Daily 3-30 p.m. 6-30 p.m. 9-30 p.m.	SATURDAY NIGHT & SUNDAY MORNING (U.K.) Everything or Something (Netherlands-Short)	NAKED AMONGST WOLVES (German Democratic Republic) A TRAIN IS LEAVING (Denmark-Short)	COULD I BUT LIVE (Japan)	RICKSHAW MAN (Japan) 700 Factories (UAR-Short)	THE HAWKS (Rumania) That is the way to go in fagaras (Rumania-Short)	HOP PICKERS (Czechoslovakia) Holland off Guard (Netherlands-Short)	CONQUERORS OF THE GOLDEN CITY (Turkey) *For Adults only* Unknown Ocean (Australia-Short)
From TUESDAY the 19th January, 1965 Daily From 9 a.m. to 8 p.m.	Re. 1 50 Re. 1 00 Re. 0 75 Re. 0 50	SHANTI THEATRE Morning Shows Only ar 10-30 a. m.	No Show	THE MAN FROM RIO (France) SOPHIE AT LES GAMMES (France-Short)	FANTAMOS (France) *For Adults only* Human Dutch (Netherlands-Short)	HAQUEEQAT (India) Hiernymus Bosch (Belgium-Short)	LOVER'S ROCK (Hongkong) WRITTEN WORD (Neigeria-Short)	YOUNG NUN (Italy) FACADES OF ROME (Italy-Short)	THAT CAT (Czechoslovakia) Four For The Clouds (Newzeland-Short)

Organized by MINISTRY OF INFORMATION AND BROADCASTING, GOVERNMENT OF INDIA in co-operation with FILM FEDERATION OF INDIA.

Organisers Reserve the right to make any Changes in the Programme due to Unavoidable Circumstances.

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ పుష్య బ॥ షష్ఠి
1965 సం॥ జనవరి 22 శుక్రవారం
శు॥ షష్ఠి తె. 4-11; ఉత్తరఫల్గుణి ఉ. 7-52; వర్జ్యం సా. 4-14 ల 5-50 కు.
బ॥ సప్తమి జనవరి 23 శనివారం
శ॥ సప్తమి రా. 4-15; పూర్వ ఉ. 7-47; వర్జ్యం ప. 4-2 ల 5-41 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
పరవరి యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(ఎఱ్ఱాప్రగడ భారతము)

శ్రీ క్రోధి సం॥ పుష్య బ॥ షష్ఠి
శుక్రవారం

ఒరిస్సా వ్యవహారం

ఒరిస్సా వ్యవహారాలు ఇప్పుడు ఒకవిధంగా పాకానపడ్డాయి. ప్రధానమంత్రి ఒరిస్సాముఖ్యమంత్రిని ముందు ఏమి చేయవలసిందీ ఆలోచించుకొని రాజీనామా చెయ్యడమో చెయ్యకపోవడమో తేల్చుకోవలసిందని తాము కోరివున్నట్లు అర్థంవచ్చే మాటలు విలేఖరులగోష్ఠిలో చెప్పారు. ఒరిస్సా ముఖ్యమంత్రి తాను రాజీనామాచేసే ఉద్దేశంలో లేనట్లు ప్రధానమంత్రి మాటలపై వ్యాఖ్యానంగా తెలియజేశారు. "నేను రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు పంపలేదు; కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికికూడా పంపలేదు" అన్నారు.

అంతటితో ఆగక ఒరిస్సా ముఖ్యమంత్రిఇంకోమాటకూడా అన్నారు. ప్రధాని తనను ముఖ్యమంత్రిపదవికి రాజీనామా ఇవ్వవలసిందిగా కోరలేదని చెప్పారు.

ఈవ్యవహారం ఇట్లా విచిత్రమైనదశలో పడింది. ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి ఒరిస్సాముఖ్యమంత్రి మిత్రాతో కలకత్తాలో మాట్లాడారు. ఆ తర్వాత కేంద్రమంత్రిమండలి ఉపసంఘం నివేదికను ఆయనకు పంపించారు. దానితోపాటు ఒక ఉత్తరం వ్రాశారు. ఆ ఉత్తరానికిగాని, ఆ నివేదికకుగాని శ్రీ మిత్రా ఇంతవరకు సమాధానంపంపించలేదు. ఆసమాధానం పంపేనేగాని తాను ఏమి చెయ్యడానికీ లేదని ప్రధానమంత్రి అన్నారు. శ్రీ మిత్రా మాటలనుబట్టి చూస్తే, ఆయన ఈ సమాధానాలను ఇప్పుడిప్పుడే పంపే ఎత్తులో వున్నట్లు కన్పించడంలేదు. "నేను ఆ నివేదికకు సమాధానం పంపిస్తాను; ఎప్పుడు పంపిస్తానో చెప్పలేను"అని వారు అన్నారు.

ఇట్లా ఈ ఒరిస్సా వ్యవహారం, రాష్ట్రనాయకత్వం కేంద్ర నాయకత్వాల మధ్య ఒకరకమైన ప్రచ్ఛన్న యుద్ధంగా తయారైంది. తమపై వచ్చిన ఆరోపణలకు దానిపై మంత్రిమండలిలోనుసంఘం తేల్చిన అర్థానికి ఒరిస్సానాయకులు ఎటువంటి సమాధానం ఇస్తారో ప్రధానమంత్రికి శ్రీ పట్నాయక్ చెప్పిన సమాధానంవల్ల తేలిపోతున్నది. ఈసంఘం అభిప్రాయాలతో శ్రీ పట్నాయక్ పరిభవించలేదు; శ్రీ మిత్రాకూడా ఏకీభవించకపోవచ్చు. ఇట్లా ఈ తిగాదా చదరంగంలో మొండి అటక్రింద తయారైపోయింది.

ఈ వ్యవహారం ఇప్పటికి చాలా కాలంగా నడుస్తున్నది. దీనివల్ల దేశంలో కాంగ్రెసు అన్నా, కాంగ్రెసు నాయకత్వం అన్నా ఒకరకమైన వైమనస్యం కల్గుతున్నది. కాంగ్రెసు నాయకుల కార్యదక్షతను శంకించడంజరుగుతున్నది. ఒరిస్సా ముఖ్యమంత్రి ఇంకా తిదతిరులు నిజంగా చెయ్యరాని పనులే చేసివుంటే, వారిని ఇంతకాలం అధికారంలోనే కాదు, కాంగ్రెసులో వుండనీయడమే అవచారం. ఉపసంఘం నివేదికలో ఏమి వున్నదో తెలియదుగాని, దాన్ని గూర్చి వినవస్తున్న వార్తల లక్షణాన్నిబట్టి చూస్తే, అది ఒరిస్సా నాయకులకు అనుకూలంగా లేదనే భావించవలసివస్తున్నది. పరిస్థితి ఇట్లా వుండగా ప్రధానమంత్రి ఇంకా "తాళి చూద్దాము" అన్న విధానాన్ని అనుసరించడంలో అర్థం కన్పించడం లేదు. అంతేగాక రాజీనామా ఇవ్వడమో, ఇవ్వకపోవడమో ఒరిస్సా ముఖ్యమంత్రియే తేల్చుకోవాలనడం కూడా ఉచితంగా లేదు. ఇది ఏదో మర్యాదకు పోదామన్న విధానం అయితే కావచ్చుగాని, ఇందువల్ల ఫలితంవుండదు; ప్రధానివ్రాసిన ఉత్తరానికి, అందజేసిన ఉపసంఘం నివేదికకు ఇంతవరకు ఒరిస్సా ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వలేదంటేనే ఆయన వైఖరి ఏమిటో అర్థం అవుతున్నది.

ఒరిస్సాలో శ్రీ మిత్రా, శ్రీపట్నాయక్‌లు ఒక పరిస్థితిని కల్పించారు. కాంగ్రెస్‌లో వీరిని ఏమిచేసినా ప్రత్యామ్నాయపు నాయకత్వం లభించని పరిస్థితి సృష్టించారు. ఇప్పుడు శ్రీ మిత్రాను ఏమన్నా చేస్తే, ముఖ్యమంత్రిపదవిని వహించేది ఎవ్వరు? ఒకవేళ ఎవరైనా దొరికినా, కాంగ్రెస్ శాసనసభ్యులు అవ్వక్తితో సహకరించి పనిచేస్తుందా? సహకరించని పక్షంలో తీవ్రపరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడువున్నట్లు వున్నా అసహ్యమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని ఉద్ధరించాలంటే, మంత్రిమండలి ఉపసంఘం నివేదికను ప్రకటించి శ్రీ మిత్రాచేత బలవంతంగా రాజీనామా చేయించవచ్చు. కాని అందువల్లకల్గే ఫలితంలేదు. ఒరిస్సాలో పరిస్థితి ఇట్లా వుంది. ఇప్పుడు ఇందుకు ఒక్కటేమార్గంవుంది; ఒరిస్సాలో మంత్రివర్గాన్ని బర్తరఫుచేసి, రాష్ట్రపతి పరిపాలనను విధించడం; అట్లా చేయని పక్షంలో ఆ రాష్ట్రం రాజకీయాలు బాగుపడవు. ఈ నిజం ప్రధానమంత్రి చెయిస్తారా?

థాయ్‌లాండ్‌లో చైనా గూఢచారులు

బాంకాక్, జనవరి 21: ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించేటి విషయంలో కేంద్ర స్థానంగా రూపొందినందున తమదేశంలో కమ్యూనిస్టులు విధ్వంసచర్యలకు పాల్పడేందుకు యత్నిస్తున్నారని థాయ్‌లాండ్ విదేశాంగమంత్రి నిన్న ఇక్కడ ప్రకటించారు.

లావోస్‌మీదుగా తమ దేశంలోకి గూఢచారులను కమ్యూనిస్టు చైనా పంపిస్తున్నదని థాయ్‌లాండ్ ప్రధానిచేసిన ప్రకటనను విస్తరిస్తూ విదేశాంగమంత్రి పై విధంగా అన్నారు.

ఈ సంవత్సరంలో తమదేశంలో జరగనున్న ఎన్నికల సందర్భంలో కమ్యూనిస్టులు కల్లోలాలను కల్పించడానికి యత్నించవచ్చునని ఆయన అన్నారు.

తూర్పుపాకిస్తాన్‌లో భారీఎత్తున సైనికశిక్షణ

ఢాకా, జనవరి 21: పశ్చిమపాకిస్తాన్ సైనికదళాల సహకారంతో తూర్పు పాకిస్తాన్‌లో జనరల్ కాయ్‌ఖాన్ సైనికశిక్షణ ప్రణాళిక ప్రభుత్వం సంకల్పించినట్లు పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ సమావేశంలో రక్షణశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నిన్న ప్రకటించారు.

తూర్పుపాకిస్తాన్ రక్షణకు ఇప్పటికే తగు ఏర్పాట్లుజరిగాయని మహమ్మద్ కాజిమ్ మాట్లాడుతూ వివరించారు.

ప్రస్తుతానికి ఉన్న నూనెగనులను అభివృద్ధిపరచుకొనడం మంచిది

భారత్‌కు రష్యా ఖనిజసంపదల మంత్రి సలహా: సోవియట్ యూనియన్ సహాయంపై హామీ

బొంబాయి, జనవరి 20: భారతదేశం కొత్త నూనెగనులు అన్వేషణకు దిగడం కంటే, ప్రస్తుతానికి వున్న నూనెగనులను అభివృద్ధిపరచుకునే విషయంలో శక్తినంతా కేంద్రీకరించి పనిచేయడం సబబుగా వుంటుందని రష్యన్ ఖనిజ సంపదల మంత్రి శ్రీ ఏ. వి. సిడొరెంకో సూచించారు.

వేదు ఇన్పుట సత్రికావిలేఖరులతో ట్యాడుతూ ఇప్పటికే ఎన్నో నూనెగనులు కనుగొనబడినవి గనుక, ఇప్పుడు భారతదేశం నూనెశుద్ధి కర్మాగార నిర్మాణ కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యం ఇవ్వవలసి వుంటుందన్నారు.

ఆంక్లేశ్వర్ నూనెగనులలో పని బ్రహ్మాండంగా జరుగుతున్నదని రష్యాలో పెద్ద పెద్ద నూనెగనులలో జరుగుతున్న పనులతో ఇప్పుడు జరుగుతున్న పనులను పోల్చవచ్చునని శ్రీ సిడొరెంకో అన్నారు. ఈ నూనెగనులకు అయిన ఖర్చు అప్పుడే ఇప్పుడు ఉత్పత్తి చేయబడిన నూనె అమ్మకంవల్ల భర్తీ అయినట్లు చెప్పగా విని తాను సంతోషించానన్నారు.

ఈ నూనె అన్వేషణ, అభివృద్ధి రంగంలో నూనె సహజీవిత్వం వాయువుల కమిషన్ చేస్తున్న పనిని అయిన ప్రశంసించారు.

భూగర్భ శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనలను బట్టి భారతదేశంలో అబిలియన్‌ల టన్నుల నూనె లభ్యతకాగల గనులు వున్నట్లు తేలిందని ఇందులో 4 బిలియన్ టన్నులు నూనె, 2 బిలియన్ టన్ను ఇంధనవాయువు గనులని అయిన చెప్పారు.

ఆంక్లేశ్వర్, కాంబాయ్, గుజరాత్‌లోని ఇంకో నూనెగని, ఈ మూడుగనులలోనే 91 మిలియన్ టన్నుల నూనెను ఉత్పత్తి చేయవచ్చునని, సుమారు 5 మిలియన్ టన్నుల చొప్పున ఈ గనులు 30 సంవత్సరాల పాటు నూనెను సప్లయి చేయగలవని శ్రీ సిడొరెంకో వెల్లడి చేశారు.

ఆస్సాంలో నూనెగనులు క్షీణించి ఎక్కువగా కన్పించవచ్చునని, రుద్రసాగర్ మొదలైన మూడు కొత్తగనులను కనుగొన్నందువల్ల అక్కడ ఇంకా ఎక్కువ నూనెగనులు కన్పించగల అవకాశం ప్రస్తుతమాశం అవుతున్నదని ఆయన చెప్పారు. ఈ నూనెగనులను గూడా గుజరాత్‌లోని నూనెగనుల స్థాయికి తీసుకొనిరావచ్చునని చెప్పారు.

గంగా పైదోయాంలో కూడా నూనెగనులు ఉత్పత్తి అవుతున్నట్లు తేలిందని, అయితే అక్కడి అన్వేషణ కార్యక్రమం చిక్కులతో కూడిన విషయం అని అన్నారు.

కలకత్తా ప్రాంతంలో గూడా నూనెగనులు పడవచ్చునన్నారు.

దేశంలో నూనెగనుల ప్రాంతాలలో రష్యా ఖనిజ సంపదల మంత్రి 5 గురు సోవియట్ నిపుణులతో కలిసి పర్యటన చేస్తున్నారు. ఈ పర్యటన పూర్తి అయిన అనంతరం ఆయన కేంద్ర పెట్రోలియం, సహజ సంపదల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్‌ను కలుసుకుంటారు.

తాను ఇంతవరకు నూనె నూనెశుద్ధి గారాలలో పని బాగా జరుగుతున్నదని శ్రీ సిడొరెంకో కితాబు ఇచ్చారు.

భారతదేశంలో నూనె అన్వేషణకు రష్యా చేయుమన్న సహాయాన్నంతా చేస్తుందని, అట్లాగే అర్థికంగాను, సాంకేతికంగాను అవసరమైన సహాయాన్నంతా రష్యా భారత్‌కు సమకూరుస్తుందని శ్రీ సిడొరెంకో వికటం చేశారు.

ఏలూరు ఉపాధ్యాయుడు నాటు వైద్యురాలి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 21: వివాహం కాకుండా గర్భవతియైన ఒక యువతికి గర్భవిచ్ఛిత్తి చేసిన సందర్భంలో ఒక ఉపాధ్యాయుణ్ణి, గర్భవిచ్ఛిత్తి చేసే ఒకస్త్రీని ఏలూరు పోలీసులు అరెస్టు చేసినట్లు యిక్కడికి అందిన ఒక వార్తనుబట్టి తెలియవచ్చింది.

ఆ ఉపాధ్యాయుడు ఒక మహిళ హాస్టల్ నుంచి ఒకయువతిని లేవదీసుకొనివెళ్లి ఆమెతో అక్రమసంబంధం కలిగివున్నట్లు ఆరోపించబడ్డాడు. తరువాత, ఆ యువతి గర్భవతికాగా, ఆ ఉపాధ్యాయుడు, ఒక నాటువైద్యురాలి సహాయంతో గర్భవిచ్ఛిత్తికి ఉత్పాదనీ, గర్భవిచ్ఛిత్తి ఫలితంగా ఆ యువతి ప్రమాదస్థితిలో ఉన్నదనిగూడా ఆ వార్తనుబట్టి తెలియవచ్చింది. ఆ యువతి యిప్పుడు ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పబడ్డది.

శాంతి సంఘం ప్రతిపాదనలు

ఆమోదానికై బాష్టిను చర్చిసంఘం విజ్ఞప్తి

కోహిమా, జనవరి 20: శాంతి సంఘం తాజా ప్రతిపాదనలు ఆమోదించి అని అధారంగా ముందుకు సాగాలని ప్రభుత్వానికి నాగా లజ్జాతి నాయకులకు నాగ భూమి బాప్టిస్టు చర్చి ప్రత్యేకసంఘం విజ్ఞప్తిచేసింది.

శ్రీయుతులు నలిపో, జి యు ప్రకాశ్, లెవస్కిట్, సేపలను కృషి ఈ సంఘం హర్షించింది. కాల్పుల విరమణకు పిలుపు ఎంతో ప్రయత్నంచేసి సాధించారని ప్రశంసించింది. ఉభయపక్షాలు శాంతిని కాపాడినందుకు కృతజ్ఞతలు తెలిపింది. మునాయుధి పక్షాలకు సర్వాధికారం పెంపొందించేందుకు నిరీక్షక దోషాలు మిత్రులు దని, స్వారస్యరహితం, నిష్పక్షపాతకలవి, ఈ సంఘం పక్కగా వదిలింది అని మాచించింది.

శాంతి చర్చలు జరిపేటా శాంతి కలిగించడ్డ రోపే ప్రారంభ మవుతాయి. అస్సాం గవర్నర్ శ్రీ విష్ణు సహాయ్, భారత ప్రభుత్వ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ గుణదేవయ్య వేచి వచ్చారు. సెలవు విరమణకాలం ఫిబ్రవరి 6 నుంచి మరి కొన్నాళ్లు పొడిగించబడుతుందని తెలిసింది.

ఆర్థికాభివృద్ధికై ప్రజా సహకారావశ్యకత

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు శ్రీ కామరాజ్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 21: ఆర్థికాభివృద్ధి సాధనకై ప్రజల సహకారాన్ని పొందే నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "ఇతోధికంగా కృషి చేయాలి" అని ఎ. ఐ. సి. సి. ప్రచురణ ఒక దానికి పంపిన సందేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సూచించారు.

"స్వాతంత్ర్యపోరాట అనంతరం 17 సంవత్సరం" అనే శీర్షికతో వెలువడిన ఈ గ్రంథం 1963-64 సంవత్సరకాలంలో సాధించిన అభివృద్ధిని సమీక్షిస్తున్నది.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలరూపంలో చేపట్టిన ప్రణాళికలను అమలు జరుపుతున్నాయనీ తత్ఫలితంగా ప్రశాంతంగా కొనసాగుతున్న విప్లవాత్మక పరిణామాలను మనం చూడగలుగుతున్నామనీ, జాతీయాదాయం తలసరి సగటు అదాయం, విద్యాసౌకర్యాలు, పారిశ్రామిక వ్యవసాయోత్పత్తి పెంపొందాయనీ, ఇదంతా మహత్తరమే అయినా, ఇతోధికకృషి, ప్రజాసహకారం ఆత్యావశ్యకమని శ్రీ కామరాజ్ తమ సందేశంలో అన్నారు.

"ప్రజాస్వామిక విధానాన్ని మనం విశ్వసిస్తున్నకారణంగా, సంపదను వ్యాయంగా పంపిణీ చేయడం సాధించడానికి సోషలిజం శరణ్యం. ప్రజాస్వామ్యం, సోషలిస్టు ప్రణాళికలతోకూడిన వాతావరణంలోనే శాంతియుత పురోగతి సాధ్యం" అని ఆయన అన్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు. గత సంవత్సరం మనం కోల్పోయిన మహాత్తర వాయకుడైన శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ ఈ భావనమ మనకు కలిగించారు. ఆయన మృతి మనకు తీవ్రఘాతం. ఆయనతండ్రి సంక్రమించిన భావాలతో దేశశ్రేయస్సు సాధనకై మనం కృషిచేస్తున్నాము."

భారత్‌లో పోలిష్ ఫ్యాక్టరీలు

శ్రీ మిరోస్లాక్ నిస్క్
[ఢిల్లీలో పి. ఎ. పి. విలేఖరి]

భారత దేశంలో పోలండ్ సహకారంతో నిర్మితమవుతున్న, నిర్మించిన పారిశ్రామిక కర్మాగారములు వున్నచోట గుర్తులు పెట్టుకుంటూ వెడితే ఈ గుర్తులు భరతఖండంలో దక్షిణాన కేరళనుండి ఉత్తరాన పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమాన బొంబాయినుండి తూర్పున కలకత్తావరకు వ్యాపించివున్నట్లు తెలిసిరాగలదు. దేశం మధ్యలోవున్న హైదరాబాద్‌లోకూడా ఈగుర్తు కనిపిస్తుంది.

పోలండ్ సహకారంతో నిర్మించిన ఫ్యాక్టరీలలో అనేకరకాలవి వున్నాయి. అందులో కొన్ని: రెండు ఉక్కు నిర్మాణాల కర్మాగారాలు ఒకటి బొంబాయిలో మరొకటి కలకత్తాలో వున్నాయి. ఒక ఫౌండ్రీ, రెండు ఉక్కు కర్మాగారాలలో ఒకటి అగ్రాలో పనిచేస్తుంది. కాన్పూరులో మరొకటి నిర్మాణములోవున్నది. మహారాష్ట్రంలోని వగాన్, బుసావల్‌లో గంటకు 4×120 టన్నుల అవిరి శక్తిగల రెండు బాయిలర్లు రూములు వున్నాయి. ఆదే ప్రాంతములో రెండు సంవత్సరాలనుండి రెండు కార్బైడ్ కర్మాగారాలు పనిచేస్తున్నాయి. బొంబాయిలో ఎలక్ట్రిక్ మీటర్లు, హైదరాబాద్‌లో లక్ష అద్దాల పాలిషింగ్ ఫ్యాక్టరీ, కలకత్తాలో ఆలంకరణ గ్లాసుకర్మాగారం, జబల్‌పూర్‌లో (2×50 మెగావాట్లు) విద్యుచ్ఛక్తి కర్మాగారం వున్నాయి. ఢిల్లీ సమీపములో మోటారు సైకిళ్ల ఫ్యాక్టరీ వుంది. ఇంతవరకు పోలిష్ ఎస్. పి. యు. మోటారు సైకిళ్లలో సరఫరాచేసిన 3705 'రాజ్‌దూత్' మోటారు సైకిళ్లు కూర్చబడినాయి. రెండేళ్లలో స్వదేశంలో సంవత్సరానికి 12 వేల మోటారు సైకిళ్లు ఉత్పత్తి అవుతాయి.

భారతదేశంలాంటి పెద్ద దేశం ఆర్థిక వ్యవస్థలోను, ఇతరదేశాలనుంచి ఆదేశానికి లభిస్తున్న సహాయంతోను పోలిస్తే పైనపేర్కొన్న కర్మాగారాలు జలిత అంత ప్రధానముగా కనబడదు. భారతదేశానికి అవి అప్రధానములని నా అభిప్రాయం గాదు, అయితే భారత ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావము అత్యల్పం. అయితే ఒక రంగములో పరిస్థితి కొలిస్తుంగా వుండుటయే గాక అది అత్యవసరమైన శాఖగాకూడా వుంటున్నది.

పర్దమాన దేశాలలో పారిశ్రామికాభివృద్ధికి ఉక్కు ఉత్పత్తి అత్యంత ప్రధానమని అందరికీ తెలిసిన విషయం. ఈ విషయం భారతదేశానికికూడా తెలుసును. విదేశీ ద్రవ్యమును వినియోగించి మూడు పెద్ద ఇనుము ఉక్కు కర్మాగారములను నిర్మించుకుంది. మరో రెండు నిర్మాణముకోసము ఆలోచన చేస్తున్నది. దుక్కు ఇనుము ఉత్పత్తికి బొగ్గు (కోక) చాలా అవసరం. 1975 నాటికి భారతదేశానికి 30 మిలియనుటన్నుల కోకు కావలసి వస్తుంది. ఈ రకము బొగ్గు ఉత్పత్తి తృతీయ ప్రణాళిక అరంభములో సరిగ్గా 1961-62 లో ఒక మిలియను టన్నులకుపైగా వుంది. 1975 30 మిలియను టన్నులలో మూడింట రెండు వంతులు అంటే 20 మిలియను టన్నులను ఉత్పత్తి చేయదలచింది. ఈ 20 వేలటన్నుల బొగ్గు పోలిష్ యంత్ర పరికరాలతో పోలిష్ ప్రవీణులచే నిర్మించబడిన కాలీరీ (గనులు) నుండి లభ్యంగా వున్నది. ఇది చాలా అవసరమైన వనరు. భారతదేశము బొగ్గు ప్రత్యేకము లో తాలాచెనుకబడి వున్న పరిస్థితులలో దీని ప్రాధాన్యము ఎక్కువ అవుతోంది. ప్రత్యేకము పైన జరుగుటవలన బొగ్గు అయిపోవడమో లేక కోక్ ఉత్పత్తికి పనికిరాకపోవడమో సంభవిస్తుంది. లోతుగా త్రవ్వడము, భూగర్భగనుల నిర్మాణము అవసరమవుతోంది. నీళ్ల వ్యవధిలో వుత్పత్తి లక్ష్యాన్ని సాధించాలంటే గనులు భారీ ఎత్తున ఆధునిక సర్దుతుల్లో వుండాలి. ఒక్క ముక్కలో చెప్పాలంటే భారత దేశములో ఇదివరలో నిర్మాణముగానటువంటివన్నీ అనుభవము లేనటువంటివన్నీ గనుల నిర్మాణము జరుగుతోంది.

సంవత్సరానికి రెండు మిలియన్ టన్నుల బొగ్గును సప్లయిచేసే అల్లాంటి అధునిక గనులను నిర్మించవలసివుంది. పోండు ఇందుకు అవసరమైన ప్రాథమిక పరికరాలను సప్లయిచేస్తూ గని త్రవ్వకములో బాగతియులకు శిక్షణ ఇచ్చేందుకుగాను సహాయం పంపుతోంది. ఈ రెండు పనులను విడదీసుటకు వీలులేదు. ప్రారంభదశలో పోలిష్ ఇంజనీర్లు, మైనర్లు గని దగ్గర పనిచేస్తూ భారతీయ మిత్రులకు శిక్షణ ఇవ్వవలసి వుంటుంది.

సస్తులము రెండుగనులు—సుదూరం, మోసిగనుల దగ్గర త్రవ్వకము షీపుల అమలు జరుగుతోంది. భారతదేశము బొగ్గుగని త్రవ్వకములో మా సహకారం భూగర్భదాలకు నిర్మాణములో ప్రత్యక్ష సహకారముతో పరిమితము గాదు. గిడిలో బొగ్గుశుద్ధికేంద్రమునుకూడా నిర్మించి ప్రభుత్వ కృషి పోండ్ తోడ్పడుతోంది. సంవత్సరానికి 50 నుండి 60 వేల టన్నులనాని తవ్వకయంత్రాల నిర్మాణమునకు కూడా పోలండ్ భారతదేశానికి సహాయం చేయగలదు.

ఈ సంవత్సరం భారతదేశం, పోలండ్‌ల మధ్య జరిగిన సాంస్కృతిక శాస్త్రీయ సాంకేతిక సహకారము నివ్వడములో గని త్రవ్వకములోని అనుభవమును అందజేయుటకు, బొగ్గు త్రవ్వకములో భాగితియ నిపుణులకు పోలిష్ శిక్షణకు, భారతదేశానికి ప్రవీణులనుపంపి స్థానికముగానే ప్రవీణుల శిక్షణ ఇవ్వడానికి అవకాశము కల్పించబడింది.

మిజోరం రాష్ట్రం

మిజో తెగ నాయకుల కోరిక

ఇంఫాల్, జనవరి 20: మిజో తెగవారు నివసించే ప్రాంతాలన్నీ ఒకే పరిపాలనా వ్యవస్థక్రిందకు వచ్చేవిధంగా "మిజోరం" అనే ఒక కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని మిజో తెగల నాయకుల సమాఖ్యదేశం నిశ్చయం చేసింది.

జనవరి 15 నుంచి 18 వరకు చురాచాంద్‌పూర్ సమీపాన కామ్పాయి అనేచోట ఈ సమావేశం జరిగింది. 80 మంది నాయకులు పాల్గొన్నారు. వీరిలోనే సమావేశం విరాటు చేయాలని విరు నిశ్చయించారు. ని విధమయిన నిర్ణయమైనా వ్యక్తం వుండాలో అప్పుడు వీరు చర్చిస్తారు. మిజోరం అనే రాష్ట్రం భారత్ అంతర్భాగంగా ఏర్పాటు చేయకపోతే స్వీకరణ 26 నుంచి తమ ప్రాంతంలో సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభిస్తామని మిజో నాయకులు ప్రకటించారు. ఈ ప్రాంతం వైశాల్యం 8 వేల చ. మైళ్ల జనాభా 3½ లక్షలు.

కార్పొరేషన్ బడ్జెట్:

ఆస్తిపన్ను హెచ్చింపు పట్ల సభ్యుల నిరసన

దుబారా నివారించి పొదుపు చూపాలని సలహా: సైకిల్ పన్ను రద్దుకు అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 20: నగరపాలకసంఘం నేడు తిరిగి సమావేశమైనపుడు 1965-66 బడ్జెట్ లోని అధికపన్నులపై కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర విమర్శలు గావించారు.

చర్చ రెండున్నర గంటలపేపు జరిగింది. మేయరు శ్రీ రామారావు అధ్యక్షస్థానంలో ఆసీనులై నారు. బడ్జెట్‌ను సమర్థించినవి ఒకే ఒక సభ్యుడు శ్రీ టి. గోవిందసింగ (కాం.) చర్చను ప్రారంభిస్తూ శ్రీ ఇ. వి. పద్మనాభం (స్వ.) జంటనగరాలకు ఒకే బడ్జెట్‌వల్ల నష్టం దాదాపు ప్రత్యేక కోల్పోవడమే గాక దాని సామర్థ్యంకూడా—ఆంధ్రలో తెలంగాణా విలీనంపై—నశిస్తుందని సూచించారు. ఆస్తిపన్నులు పగయిరాం హెచ్చింపునువ్యతిరేకిస్తూ లోటుపాట్లు సర్దుకోవాలని, ఖర్చులో పొదుపు అవసరమని, దుబారా నివారించాలని, ప్రయోజన రహితమయిన ఖర్చులు చేయరాదని సూచించారు. శ్రీమతి కున్వీర్‌రాణి (కాం) మాట్లాడుతూ పారిశుధ్యంపనులు జరిగేతీరును విమర్శించారు. చెత్తా చెదారం కుప్పలు చెదురుగా పారేయడం జరుగుతోందని, సిబ్బంది మరింత శ్రద్ధగా పనులు చేసేట్లు చూడాలని కోరారు. కమ్మరోగులు, బిచ్చగాండ్ర శరదాలయాలకు నిధులను మళ్లించాలని, ప్రతిపాదిత చివర ఏధిపేరు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చారు. మజ్లిస్ నాయకుడు ఖ్వాజాబిన్ ముద్దీన్ (పశంగిస్తూ ఆస్తిపన్ను పెంచడంలో ఆర్థికపరిస్థితి నిర్వహణ నిర్మాణ లక్ష్యసాధనలను చేర్చాలని సూచించారు. పాడిక్షేత్రం, కురగాయలతోటపంటలని నిరసించాలని వీలయితే ఆర్. టి. సి. కూడా స్వాధీనం చేసుకోవాలనని అన్నారు. శ్రీ మల్లిఖార్జున పుల్లారెడ్డి (కాం) పన్నులపెంపు బడ్జెట్‌లో చేర్చాల్సిన వర్గభేదం ఉనుపన్ను మాంసం ధరలు ఇంకా పెంచి వాడకందారులు ఆనస్థపడుతుందని పొచ్చరించారు. మురికివాడల అభివృద్ధి కార్యక్రమం నుంచి ప్రారంభించాలని కోరుతూ తీర్మానించేటట్లు చేయాలని సోషలిస్టు సభ్యులు సూచించారు. శ్రీ టి. గోవిందసింగ (పసంగిస్తూ అదనపు పారుదల కలిగించేందుకు నీటిగా రాబడి సృష్టికి తగు మార్గాలను సూచించాని ప్రతిపక్షాలను కోరారు. విధ సవరణలను పరిశీలించే తగు నిర్ణయాలను స్థాయీసంఘం చేసేందర్భారు.

తరిగి గురువారం ఉదయం సమావేశం అయ్యేందుకుగాను సభ వాయిదాపడింది.

దినపలం

22-1-1965 శుక్రవారం

[శకసం॥ 1886 మాఘ మాసం 2]

మేషం:

(అశ్వి, భర, కృ 1 పా)

వృత్తి వ్యాపారాల్లో సామాన్య వర్తమానాలకు కూడా విశేషమైన శ్రమపడ్డం చేయాలసి వుంటుంది. నూతన వ్యవహారాలు వాయిదా వేయడం మంచిది. ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. అశ్వనీ నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం:

(కృ 2,3,4 పా, రోహిణి, మృ 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా జరిగిపోతాయి. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన కొంత యిబ్బంది కలగవచ్చును. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. కృత్తికానక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

మిథునం:

(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)

వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించగల సూచనలు ఉన్నాయి. భారీయెత్తున చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు విరాటంగా నెరవేరుతాయి. ఆర్ద్రానక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

కర్కాటకం:

(పు 4 పా పూర్వ, పుష్యమి, ఆశ్లేష)

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. సహకారముతోకూడిన వ్యవహారాలు కూడా లాభించవచ్చును. వివాహ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆశ్లేష నక్షత్ర జాతకులకు ఉదయం చాలా బాగుంటుంది.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రావచ్చును. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి. ప్రయాణాలు ఫలించగల సూచనలు ఉన్నాయి. పుబ్బానక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య:

(ఉత్తర 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా)

ఈ దినం నిన్నటంకంటే బాగాఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు యేర్పడిన ఆటంకాలు చాలవరకు తొలగిపోతాయి. ఉద్యోగంలో అనుకూల వార్తలు వింటారు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఉత్తరానక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తులా:

(చిత్త 3, ఉపా స్వాతి, విశా 1,2, 3 పా)

ఇతరులకు అప్పులుగా ఉన్న వ్యక్తులల్లో కొత్తగా మీ వ్యక్తులు సంబంధాలను మానుకోవాలని కలుగుతుంది. ఆర్థికపరమైన చేసే వ్యాపారాలు నాయుదాలేకుండా సంతృప్తికరంగా నడుస్తుంది. వృత్తి వ్యాపారాలు మిగతావారికంటే ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం:

(విశా 4 పా, అనూ, జ్యే)

భాగస్వాములతో కలసి చేసే వ్య

తిరుపతిలో ఔషధీ కేంద్రం ఏర్పాటు

శ్రీ కె. యన్. అనంతరామన్ వెల్లడి : ఆయుర్వేదంపై రామానుజస్వామి ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19: "ఆయుర్వేదము చాలా గొప్పది. అది పాతదంటున్నారు. పాతబంగారంవుంటే పారవేస్తున్నామా? కొత్త వస్తువులు చేయించుకుంటున్నాముగదా? బంగారం బంగారంగానే చూడాలి" అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యన్. అనంతరామన్ నిన్న సాయంత్రం ఆన్ధ్ర విద్యా పరిషత్ అధ్వర్యాన శ్రీ రామానుజస్వామి ఆయుర్వేదముగూర్చి చేసిన ఉపన్యాసానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

శ్రీ అనంతరామన్ ఇలా అన్నారు. "తిరుపతిలో ఔషధీకేంద్రము స్థాపించాలనుకుంటున్నారు. ఆయుర్వేదము మనుష్యుల తర్కముమీద ఆధారపడివుంది. మంచి పద్ధతుల్లో దీనిని నడిపించాలి. వైద్యులలో లోపము వుండవచ్చునుగాని శాస్త్రంలో లోపము లేదు. నాకు ఆయుర్వేదమంటే విశ్వాసము, అభిమానము అమితము వుంది. పల్లెటూళ్ళలో భిన్నఔషధులతో ఇప్పటికీ ఎన్నో వ్యాధులు కుదుర్చుకోవడం నాకు తెలుసు. పండితులైన వారు ఈ ఔషధీనిన్ను నిర్లక్ష్యం చక్కగాచేసి ప్రజలకు అందుబాటులోవున్న ఈ వైద్యాన్ని సరియైన పద్ధతుల్లో ప్రచారం చేయవలసిన అవసరం ఎంతో వున్నది. ఆయుర్వేదానికి గొప్పభవిష్యత్ వున్నదని అనడంలో సందేహం లేదు."

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మండలి అధ్యక్షులు పండిత శ్రీ వేదాంతరామానుజస్వామి నిన్న సాయంత్రం బాలాజీ భవన్‌లో ఆన్ధ్ర విద్యాపరిషత్ అధ్వర్యాన, ఆయుర్వేదాన్ని గూర్చి మాట్లాడుతూ ఆయుర్వేదం, వేదములనుంచి వచ్చిందని, మహర్షులు దీనిని కనుగొని లోక శ్రేయస్సుకొరకు చెప్పింది గనుక, బ్రహ్మ దీనిని చెప్పినట్లుగా వుందని దీనిని [illegible] అన్నారు.

శ్రీ రామానుజస్వామి ఇలా చెప్పారు: "ఆయుర్వేదం రెండు విధములు. ఒకటి బ్రహ్మ సంప్రదాయం రెండు శైవ సంప్రదాయం. ఔషధులు ప్రధానమైనది బ్రహ్మ సంప్రదాయం. పతంజలి ప్రధానమైనది శైవ సంప్రదాయం. బ్రహ్మకి బ్రహ్మ కర్త. శైవికి శివుడు కర్త. బ్రహ్మ సంప్రదాయంలో భూమి సర్వౌషధుల సమృద్ధిగలదిగనుక బంగారం మొదలైన రసాలు ఔషధాల్లో వినియోగిస్తారని చెపుతున్నారు. ఔషధులతో చిరకాలం జీవించే ఏర్పాట్లు చేశారు. అందులో సిద్ధి పొందారు. దీనికి పాత కొత్తది లేదు. పరిశోధన అనేదానిలో సమగ్రమైన శాస్త్రీయ చేయవలసివుంది. కలర విజ్ఞానములనుండి తీసుకోకూడదనే ద్వేషము మాకు లేదు. ఆ తీసుకొనేది మాకు అనుగుణమైనదిగావాలి. మాలో లేనిది గావాలి. మా విజ్ఞానానికి భిన్నముగా విధిగా వుండాలి.

శస్త్రచికిత్సయందు లోపమువున్నదనే వాదముగావుంది. శస్త్రము చేయవలసిన వ్యాధులలో శస్త్రము అవసరములేకుండా ఔషధముతో బాగుచేయడము పరిశోధనయేగదా? భారతీయులు ఆయుర్వేదాన్ని చికిత్సాశాస్త్రముగా పరిగణించలేదు. ఆయుర్వేదము మానవధర్మ పద్ధతి స్వరూపముగా రూపొందించబడింది. దివ్య అంటే ధర్మము.

ఖ్యాతి శుద్ధ ఆయుర్వేదాన్ని ప్రభుత్వము ప్రోత్సహిస్తున్నది. శుద్ధ ఆయుర్వేదమునకు ఎవరు రారన్నారు. కాని 120 మంది విద్యార్థులు దరఖాస్తుచేస్తే ప్రభుత్వ కళాశాలలో 45 మందిని మాత్రమే తీసుకున్నారు. దేశీయ వైద్యశాలలో వసతులు అవినీతి ప్రబలింది. దీనిని సరిదేయాలి.

శైవి సాంప్రదాయం దేశంలో బాగా వ్యాప్తముగా వుంది. శైవి సాంప్రదాయంలో రస సిద్ధిపొందిన వారు మృత్యుంజయులు.

ఆయుర్వేదములో గ్రంథములు వ్రాయించవలసివుంది. ఓషధులను సేకరించవలసిన అవసరం వుంది. ఇందుకు లక్షల ద్రవ్యము అవసరం, 1946 లో రు 74 వేలకు ఒక పథకము తయారు అయింది, 1956 లో అది రు 8 లక్షలు అయింది. ఇప్పుడు రు 12 లక్షల దాకా పోయింది. పాశ్చాత్య వైద్యానికి కోట్లు కోట్లు 'కేం' అనకుండా ఇప్పుడు ప్రభుత్వము కనీసము కొన్ని లక్షలైనా ఆయుర్వేద వైద్య పరిశోధనకు కేటాయించ దగిన విధంగా వుండాలి.

ఓషధి వుద్యాన వనాన్ని హైదరాబాద్‌లో పెంచుతున్నారు. శ్రీశైలంలో ఓషధి ఉద్యానవనాన్ని పెంచే అలోచనవుంది. ఆ పథక స్వరూపము ఇంకా నిర్ణయం కాలేదు. తిరుపతిలో ఓషధి కేంద్ర స్థాపన జరుగుతుందని ప్రధానకార్యదర్శి చెప్పారు. శ్రీశైలం ఓషధి ప్రస్తావం స్థాపించడములో ప్రత్యేక విశేషమువుంది. ఓషధులను పెంచుటకుతగిన ప్రదేశము తిరుపతిలో ఓషధులను నిల్వచేసు కోవచ్చు, ఈ భగసారం అక్కడలేదు. తిరుపతి ఏడుకొండలు శ్రీశైలం 70 కొండలు అన్న వచనము, ప్రత్యక్షము, అనుమానము ప్రామాణముల వమ్మకాలు. వాటిపై ఆధారపడి మేము పరిశోధనచేస్తున్నాము. ఇదే భవనములో రస బంధముచేసి చూపించాము. దానిని లోగడ ఆంధ్రపత్రిక ప్రకటించింది. రససిద్ధివల్ల చిరాయుర్దాయం పొందవచ్చు:

దేశసంపదకు మానవసంపద అవసరం. ఇది నేడమతము బాహుబలం. మేధాబలం వున్నవాడు దేశం ద్రవ్యబలంలో పర్యవసించడలో పర్యిల్లుతుంది. ప్రభుత్వము ఇందుకు తోడ్పడాలని కోరుతున్నాము."

రాష్ట్రోద్యోగులకు కేంద్రం కరువుభత్యం

ఉపాధ్యాయుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : గత మూడు నెలలలో ధరలుమూటికి 40 వంతులు పెరిగినందున ఇటీవల కేంద్రప్రభుత్వం కరువు భత్యం హెచ్చించినవిధంగానే రాష్ట్రప్రభుత్వోద్యోగులకుకూడా పెంచవలెనని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులసంఘం కౌన్సిల్ విజ్ఞప్తిచేసింది.

జనవరి మాసాంతానికి వేతన నిర్ణాయక సంఘ నిర్మాణంపూర్తి చేయాలని, మూడు నెలలో తాత్కాలిక నివేదిక సమర్పించవలసిందిని ఆ సంఘమును అదే శీఘ్రానికూడా రాష్ట్రసమితి కోరింది.

ఉపాధ్యాయులకు

వి.వి.ఆర్.వి. రావు హితవు

గత ఉపవారం నేను రాష్ట్ర సమితి సమావేశంలో [illegible] సభ్యుడు శ్రీ వి. ఆర్. వి. రావు ఉపన్యసిస్తూ మహోత్కృష్టమైన ఉపాధ్యాయ వృత్తియొక్క గౌరవ హోదాలో విశ్వాసం విడనాడవలదని హితవు చెప్పారు. [illegible] పరిపాలనలు అవసరాన్ని పరమ [illegible] చెప్తున్నా విద్యా ప్రమాణాలను వృద్ధిపరచే బాధ్యతను విస్మరించరాదని సలహాయిచ్చారు.

సంఘాధ్యక్షుడు శ్రీ జి. ముత్యాలరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ తోట ఆనందరావు వందన సమర్పణ చేశారు.

అమ్మకపుపన్నుస్థానే అదనపు ఎక్సైజు

ఆర్థికసంఘానికి కాగితము, చమురు వ్యాపార ప్రతినిధుల విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 20: డా. రాజమన్నార్ అధ్యక్షతన ఏర్పాటైన ఆర్థికసంఘం వారు నిన్నయిక్కడ పెక్కు వ్యాపారసంస్థల ప్రతినిధులను కలుసుకున్నారు. అఖిలభారత మేయర్ల మండలి. భారత కాగితపు పరిశ్రమల సమాఖ్య, బొంబాయి కాగితపు పరిశ్రమల సంఘము, గుజరాత్ వ్యాపారి మహామండలి, వివిధ చమురు కంపెనీల ప్రతినిధులు మరియు ఆర్థిక సంఘం సభ్యులు కలుసుకున్నారు.

భారత చమురు కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఏ. గోపాలకృష్ణన్, చమురుకంపెనీల ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

కాగితము, పెట్రోలియమ్ ఉత్పత్తులలో అమ్మకపు పన్నుస్థానే, అదనపు ఎక్సైజును విధించటాన్ని గురించి కాగితము, చమురు కార్పొరేషన్ ప్రతినిధులు, ఆర్థిక సంఘంతో ముఖ్యంగా చర్చించారు. ఈ కొత్త పద్ధతిని ప్రవేశపెట్టటంవల్ల పన్ను విధానం సుభం కావటానికి దోహదం కలుగుతుందనీ, వచ్చే ఆదాయం నీమాత్రం తగ్గదనీ వారు వాదించారు.

కార్పొరేషన్ బాధ్యతలు విపరీతంగా పెరిగిపోయాయనీ కాని, వారి ఆదాయం మాత్రం తదనుగుణంగా పెరగలేదనీ, తమ సాధన సంపత్తిని వృద్ధిపరచటానికి తగు మార్గాలను అన్వేషించాలనీ భారత మేయర్ల ప్రతినిధులు కోరారు.

జంటనగరాలకు పాల సరఫరా

విజయవాడనుంచి ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 20 : ఫిబ్రవరి 1 నుండి జంటనగరాలకు విజయవాడనుండి రోజుకు 6 వేల లీటర్ల పాలు సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. మరో ఒకటి రెండుమాసాలు పోయాక మరో 6 వేల లీటర్లు తెప్పిస్తాం అని ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ఇవాళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

పెద్ద ప్యాకెట్టు ఏర్పాటు కొద్దిఆలస్యమైనా పాల శీతల యంత్రాలు వెంకోల్సి, పేకరించవ పాలను వెంటవెంటనే జంటనగరాలకు పంపే ఏర్పాటు జరుగుతుందని అన్నారు. అప్పుడు జంటనగరాల్లో పాల సరఫరా స్థితి మెరుగుకాగలదని అన్నారు.

కంపు ధర కొంత తగ్గుముఖం పట్టిందనీ సప్పంకోసం పంజాబ్, ఉత్తరప్రదేశ్ వెళ్లిన ఉద్యోగులు ఇంకా రాలేదని అన్నారు.

జర్మనీనుంచివచ్చిన వ్యాపారస్తులబృందంవారు జనవరి 18 న ఆర్థికమంత్రిని కలుసుకున్నారు. ఆ బృందంలో శ్రీ టి. టి. కే. మాట్లాడుతున్నారు.

హడావిడిగా ఏమీ చెయ్యదలచలేదు

తమ శక్తిసామర్థ్యాలు గురించి శాస్త్రివివరణ

న్యూఢిల్లీ, జనవరి 20 : ఖచ్చితమయిన విధానాలతో సాధనకు గాను క్రమంగా ముందుకు సాగడం మినహా ఏదో ఒకటి హడావిడిగా తాము ప్రధానమంత్రి సలహాలు చేయడం ముఖ్యం కాదని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు విలేఖరులతో చెప్పారు.

"మీరు అంత పలుకుబడి వినియోగించి ప్రభావం కనుబరచగల వ్యక్తికాదని కొందరు అనడంపై మీ వ్యాఖ్యానం ఏమిటి?" అని ఒక విదేశీ విలేఖరి ప్రశ్నించారు. శ్రీశాస్త్రి సమాధానమిస్తూ "దాన్ని గురించి నేను ఏమీ, మాట్లాడదలచలేదు. నేను ఏమిటో నాకు తెలుసు. అలాగే వున్నాను. నా సామర్థ్యాన్ని గురించి నిర్ణయించాల్సింది, మీరు ఇతరులు." అన్నారు. నాయకత్వ లక్షణం గురించి ప్రశ్నించగా "నాముందు ఒకలక్ష్యం వున్నదనుకుంటాను. వేరే క్రొత్త విషయం ఏమీలేదు. మా పథకాలు వుండవే వున్నాయి. వాటిని అమలు చేయారి. మా ఆర్థిక పరిస్థితులలో ఖచ్చితమైన మార్పులు జేగలగాలి. కనుకనే నేను హడావిడిగా ఏదీ చెయ్యబోను." అని వివరించారు.

ఇతర ప్రశ్నలు, విషయాలు ప్రస్తావించి ఇంకా ఇలా అన్నారు.

'బీహారు ముఖ్యమంత్రి పై ఆరోపణలు' గురించి మంత్రివర్గ ఉప సంఘం నివేదిక అందింది. నా నిర్ణయాలు బహుశః త్వరలోనే ప్రకటిస్తాను. మైసూరు ముఖ్యమంత్రి పై ఆరోపణం సంగతి ఇంకా పరిశీలించలేదు."

ప్రపంచ బ్యాంకు ఆసియా విభాగం

వాషింగ్టన్, జనవరి 20 : ప్రపంచబ్యాంకు ఆసియా ఉద్యోగుల్లో కొన్ని మార్పులు చేసింది. నవీన ఆసియా విభాగం డైరెక్టరుగా శ్రీ ఎస్. రాత్ ఛడ్ స్థానంలో శ్రీ అలగ్జాండర్ స్టీవెన్‌సన్‌ను నియమించింది.

అదే విభాగానికి శ్రీ నోయల్‌మెక్ బార్ అసిస్టెంటు డైరెక్టరుగా నియమించబడినారు. దూరప్రాచ్య విభాగంలో అసిస్టెంటు డైరెక్టరుగా శ్రీ రేమాండ్ గుడ్‌మన్ నియమించబడినారు.

రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవాలు

జిల్లా కాంగ్రెస్ సంఘాలకు శ్రీ లక్ష్మణదాసు సూచనలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : జనవరి 25 నుంచి ఫిబ్రవరి 5 వరకు రిపబ్లిక్ దినోత్సవాలను జరుపవలసినదిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు జిల్లాసంఘాలకు ఉత్తరువులు జారీచేశారు.

ఆ వారంలో మండల సంఘాలు, గాంధీజీకి ప్రియమైన ఖాదీ ప్రచారము హరిజనోద్ధరణ కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన సూచించారు.

రిపబ్లిక్ దినోత్సవాలలోనే వస్తున్న గాంధీజీ వర్ధంతిని — జనవరి 30 — గూడా పవిత్రతపైన పద్ధతిలో జరపాలని శ్రీ లక్ష్మణదాసు కోరారు.

రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమాలు

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో జనవరి 26 న మేయర్ శ్రీ ఎస్. ఆర్. శ్యామరావు మునిసిపల్ కార్పొరేషన్ భవనంవద్ద — దార్-ఉల్-షఫా-జాతీయ పతాకను ఆవిష్కరిస్తారు.

* * *

ఆర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి జనవరి 26 ఉదయం 9-30 నిముషాలకు, రెపిడెన్సీ క్లాక్ టవర్ చౌకువద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాన్ని నగర కాంగ్రెస్ సంఘం ఏర్పాటుచేసింది.

* * *

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, జనవరి 26 ఉదయం 8 గంటలకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ కార్యాలయంవద్ద — గాంధీ భవన్ — పతాకావిష్కారం జరుపుతారు.

* * *

ముఖ్య న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు, జనవరి 26 ఉదయం 8-30 నిముషాలకు హైకోర్టు—అవరణ వద్ద జాతీయ పతాకను ఆవిష్కరిస్తారు.

శివాజీ గోపురం పునరుద్ధరణ

హైదరాబాద్, జనవరి 20 : కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఫిబ్రవరి 9 న శ్రీశైలంలో శివాజీ గోపుర పునరుద్ధరణకు ప్రారంభంచేస్తారు.

అణ్వాస్త్రప్రమాదం నిర్మూలనకు అగ్రరాజ్యాలు కృషిచేయాలి

అప్పుడే చైనాపై ప్రభావం కనుపిస్తుందని ప్రధాని శాస్త్రి సూచన : మిత్రదేశాలపై విశ్వాసం

న్యూఢిల్లీ, జనవరి 20 :

అణ్వాస్త్రాలుగల అగ్రరాజ్యాలు క్రమంగా అణ్వాస్త్రనిర్మాణం తగ్గించి, చివరకు వాటిని నిర్మూలించగలిగితే దాని ప్రభావం చైనాపైకూడా తప్పక కనుపించగలదని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ విలేఖరులకు తెలిపారు. ఇంకా ఇలా అన్నారు.

"అణ్వస్త్ర ప్రమాదం తొలగించడానికి ప్రపంచ రాజ్యాల సమావేశం జరగాలని చైనా సూచించింది. కనుక ఈ వ్యవహారం గురించిన నుంచి చెదురును చైనా పరిశీలించబోదని అనుకోకూడదు. నిజానికి ఈ అణ్వస్త్ర ప్రమాదం ప్రపంచాని కంతకూ సంబంధించినదే, అందుకనే ఈ అస్త్రాలు లేని రాజ్యాల పరిస్థితుల నుద్ధ ష్టిలో పెట్టుకుని శ్రద్ధగా పరిశీలించవలసి వున్నది భారత్‌కు గాని ఇతర దేశాలకుగాని అగ్ర అణ్వస్త్ర రాజ్యాల నుంచి తగు హామీలను పొందమని నేను ఎవరికీ వాగ్దానం చేయలేదు. చెప్పనుకూడా లేదు. ఆశ్రయము, కవచము అనే పదాలు నేను ప్రయోగించలేదు. అయితే ఈ అణ్వస్త్రాల ప్రమాదాన్ని తొలగించడం గురించి అగ్రరాజ్యాలు ఆలోచించాలని మాత్రం నేను సలహా ఇచ్చాను. అణ్వస్త్రాల వాడకాన్ని గట్టిగా నిరసించే కొన్ని మిత్రదేశాలను నేను విశ్వసించదలిచాను."

"వస్తుతానికి అణ్వస్త్రాలు తయారు చేయరాదని భారత్ భావిస్తున్నదని నేను దుర్గాపూరులో చెప్పిన మాట నిజమే. దాని అర్థం చాలా దీర్ఘకాలం అన్నమాట. స్వల్ప కాలం కాదు. ఇటీవల లోక్ సభలో అన్న విషయాన్నే ప్రస్తావించాను. చాలా కాలమయిన పిదప ఏం జరుగుతుందో అన్న ఊహాగానాన్ని నేను తెప్పలేను. మీకిక్కడ వున్నంతకాలం మా ఎత్తడం వస్తువేమి. అణ్వస్త్రాలను తయారుచేసే అభిప్రాయం లేదు."

రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవాలు

జిల్లా కాంగ్రెస్ సంఘాలకు శ్రీ లక్ష్మణదాసు సూచనలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 20 : జనవరి 25 నుంచి ఫిబ్రవరి 5 వరకు రిపబ్లిక్ దినోత్సవాలను జరుపవలసినదిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు జిల్లాసంఘాలకు ఉత్తరువులు జారీచేశారు.

ఆ వారంలో మండల సంఘాలు, గాంధీజీకి ప్రియమైన ఖాదీ ప్రచారము హరిజనోద్ధరణ కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన సూచించారు.

రిపబ్లిక్ దినోత్సవాలలోనే వస్తున్న గాంధీజీ వర్ధంతిని — జనవరి 30 — గూడా పవిత్రతపైన పద్ధతిలో జరపాలని శ్రీ లక్ష్మణదాసు కోరారు.

రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమాలు

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో జనవరి 26 న మేయర్ శ్రీ ఎస్. ఆర్. శ్యామరావు మునిసిపల్ కార్పొరేషన్ భవనంవద్ద — దార్-ఉల్-షఫా-జాతీయ పతాకను ఆవిష్కరిస్తారు.

* * *

ఆర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి జనవరి 26 ఉదయం 9-30 నిముషాలకు, రెపిడెన్సీ క్లాక్ టవర్ చౌకువద్ద పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాన్ని నగర కాంగ్రెస్ సంఘం ఏర్పాటుచేసింది.

* * *

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి, జనవరి 26 ఉదయం 8 గంటలకు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ కార్యాలయంవద్ద — గాంధీ భవన్ — పతాకావిష్కారం జరుపుతారు.

* * *

ముఖ్య న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు, జనవరి 26 ఉదయం 8-30 నిముషాలకు హైకోర్టు—అవరణ వద్ద జాతీయ పతాకను ఆవిష్కరిస్తారు.

శివాజీ గోపురం పునరుద్ధరణ

హైదరాబాద్, జనవరి 20 : కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఫిబ్రవరి 9 న శ్రీశైలంలో శివాజీ గోపుర పునరుద్ధరణకు ప్రారంభంచేస్తారు.

మారిషస్ ప్రధాని బృందం రాక

మద్రాస్, జనవరి 20 : మారిషస్‌కు తమ పూర్వీకులు వచ్చినదేశానికి యాత్రార్థిగా వచ్చినట్లు మారిషస్ ప్రధాని డా॥ ఎస్. రాంగూలాం నేడు చెప్పారు. ప్రధాని వతిసమేతముగా బెంగుళూరునుండి ఇక్కడికి విచ్చేశారు. ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం ప్రధాన కార్యదర్శి శ్రీ వర్గీస్ వారికి స్వాగతము చెప్పి పూలమాలలు సమర్పించారు.

మద్యనిషేధం అమలు

మద్రాస్, జనవరి 20 : ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు శాసనసభలో మద్యనిషేధం అమలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు అవసరం అని చెప్పారు.

శ్రీ ఎ. స్వామినాథన్ ప్రశ్నకు సమాధానముగా కట్లు, తక్కువ మర్తు వదార్థాలువుండే సారియాల విక్రయానికి అనుమతించే యోచన లేదని హోంమంత్రి శ్రీ కక్కన్ చెప్పారు. కన్యాకుమారి జిల్లా అరిస్టాల పుట్టగొడుగు కనిపెట్టి మాన్పూవుండవలసిందిగా పోలీసులను ఆదేశించినట్లు శ్రీ ఎ. చిదంబరనాథనాడార్‌కు మంత్రి చెప్పారు.

జకార్తాకు చైనాసహాయం

పెకింగ్‌కు సుబాంద్రియో పయనం

జకార్తా, జనవరి 20 : ఇండొనీషియా విదేశాంగమంత్రి డా. సుబాంద్రియో జర్మనీమీదుగా పెకింగ్‌కు బయలుదేరి వెళ్లారు. చైనా చెయ్యదగు సైనిక సహాయం గురించి పెకింగ్ నాయకులతో ఆయన ముచ్చటిస్తారనుకొంటారు.

మలేషియా వివాదంమూలంగా బ్రిటన్ కనుక దాడిచేస్తే చైనా ఎంతవరకు సహాయం చెయ్యగలదో తెలుసుకోవడలచానని శ్రీ సుబాంద్రియో తెలియజేశారు.

సమీపమందు విష్క్రియలకు సంబంధించిన అధికారపత్రాన్ని న్యూయార్క్‌లో అందజేయడానికి ఏర్పాట్లు జరిగినవి.

రామస్వామి కార్యాలయం చేసేపని

న్యూఢిల్లీ, జనవరి 20 : కొత్తగా ఏర్పడబోయే కామన్వెల్తు కార్యాలయం చేసేపని ప్రధానంగా కామన్వెల్తు దేశాలకు సంబంధించిన ఆర్థిక విషయాలపై సమాచారాన్ని అందచేయటమే అయివుంటుందని, రాజకీయ వ్యవహారాలతో దానికేమీ సంబంధం వుండదని తెలిసింది.

నిర్వివాదమైన విషయాలగురించే ఈ కార్యాలయం సమాచారాన్ని అందచేస్తూ వుంటుంది.

ఈ కార్యాలయం రాజకీయ వ్యవహారాలు కూడా నిర్వహించాలని ఇటీవల లండన్లో జరిగిన ఉద్యోగులసభలో పాకిస్తాన్ సూచించిందట. భారత కామన్వెల్తు కార్యదర్శి పి. ఎస్. గుహ అది వమికరాదని గట్టిగా వాదించారట. మిగతా దేశాల వారుకూడా పాకిస్తాన్ సూచనను బలపరచలేదట.

మంత్రి పదవులకు ఎస్. ఎస్. పి. ప్రయత్నాలు

అవిశ్వాస తీర్మానంపై చర్చలో మైసూర్ మంత్రి వెల్లడి

బెంగుళూరు, జనవరి 19 : మైసూర్ మంత్రివర్గంపై తేబడిన విశ్వాసరాహిత్య తీర్మానంపై నేడు రెండవ రోజు, శాసనసభలో చర్చ జరిగినప్పుడు కొంత తీవ్రంగా వాదోపవాదాలు ఖండనమండనలు జరిగినవి. రాష్ట్ర మంత్రివర్గంలో స్థానాలు సంపాదించుకోడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో ప్రతిపక్షమైన సంయుక్త సోషలిస్టుపార్టీ జరిపిన మంతనాలు విఫలమయ్యే సరికి పార్టీవారికి ఆశాభంగం కలిగిందని అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ ఆర్. ఎమ్. పాటిల్ ఆరోపించేసరికి పరిస్థితి కొంత ఉద్రిక్తమైనది.

అటువంటి విమర్శను కలోనైనా ఊహించని ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్ శివప్ప (ఎస్. ఎస్. పి) మరికొందరు ఆరోపణ నిరాధారమైనదని, చెప్పకలిగితే మరికొన్ని వివరాలను మంత్రి చెప్పవచ్చునని అన్నారు. ఆరోపణపై వివరణకు తాము సిద్ధమేనన్నారు కూడా.

పూర్వపు పి. ఎస్. పి. సభ్యులు 12మంది తమకు తాపై కాంగ్రెస్‌లో చేరడంతో తమ బలం తగ్గిందని ఆంతరంగిక వ్యవహారాల మంత్రి అన్నప్పిమ్మట మళ్లా వాదోపవాదాలు రెచ్చినవి. బలం తగ్గడల ప్రతిపక్ష నాయకునికి నిరాశ కలిగించిందని, నమ్మట ఎస్. ఎస్ పి. అయినదని కూడా మంత్రి అన్నారు. ఎస్. ఎస్. పి. ని సభాపతి ప్రతిపక్షంగా నిర్ణయించడాన్ని మంత్రి సవాలు చేస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు ప్రతివిమర్శ చేశారు. గురించిన సభాపతి ఉపసంహరించుకోవలసిన ఎస్ ఎస్ పి. ప్రతిపక్షమే అవుతుందన్నారు. బాధ్యతారహితమైన ప్రకటనను మంత్రి ఉపసంహరించుకోవాలని శ్రీ శివప్ప కోరారు.

శ్రీ సి. టి. ముకప్ప (స్వతంత్రుడు) సూట్లాడుతూ ఎస్. ఎస్. పి యొకాక ఇతరులకు కూడా అవిశ్వాస తీర్మానంలో సంబంధం వున్నాయని మంత్రివదవులకు ఎవరు ఎప్పుడు ఎట్టి చర్యలు సాగించినదీ మంత్రి బైట పెట్టాలన్నారు.

'అంతకుముందు, తీర్మానంపై మంత్రి శ్రీ ఆర్. ఎస్. పాటిల్ మాట్లాడుతూ మంత్రివర్గంపై ప్రతిపక్షంవారి ఆరోపణలు పాటపాటగా వున్నవనీ, ప్రతిపక్షం తమ శక్తియుక్తులను రాష్ట్రాభ్యుదయానికి వినియోగిస్తే చాలా బాగా వుండేదని, కాని వారలా చెయ్యలేదని చెప్పారు.

ఎస్. ఎస్. పి. సభ్యులు కొందరు మంత్రి పదవులకై కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో చర్చించ ప్రయత్నించాలని, దురదృష్టవశాత్తూ వారి అభ్యర్థన అంగీకరించబడలేదని అన్నారు. పేషరలుగా కాంగ్రెస్‌లో చేరవలసిందని వారికి తెలుపబడిన మీదట పి. ఎస్. పి లెజిస్లేచర్ పార్టీకి చెందిన 12 మంది తమకు తాపై కాంగ్రెస్‌లో చేరినారని, తత్ఫలితంగా పార్టీకి తగినంత బలం లేకపోయిందని, వ్యక్తిగత వర్గాలలో తీర్మానం తెచ్చి పాత ఆరోపణ పాచే పాడుతున్నారన్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో సంక్షోభం

శ్రీమతి కృపలానీ వివరణ

మద్రాస్, జన 20: ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో సంక్షోభం ఏమీలేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ చెప్పారు. ఈ వ్యవహారాన్ని తీవ్రమైనదిగా తాము భావించడంలేదనికూడా ఆమె అన్నారు.

ఇక్కడికి వచ్చినవెంటనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ న్యాయశాఖబదులు ఆర్థికశాఖను ఇస్తామని శ్రీ అలిజహీర్‌కు చెప్పినట్లు ఆయన రెండూ తమ్రిందే వుండాలని కోరుతున్నారని ముఖ్యమంత్రితెలియచేశారు. రెండూ ఇవ్వడానికి వీలులేదని ఆమె అన్నారు.

బడ్జెట్‌ను ఎవరు ప్రతిపాదించాలో ఇంకా నిర్ణయించలేదని శ్రీమతి కృపలానీ చెప్పారు. ఎక్కువ తిరిగి వెళ్లవలసి తరువాత నిర్ణయం చేయగలమని చెప్పారు.

శ్రీమతి కృపలానీ రాష్ట్రంలో నాలుగు రోజులు పర్యటన నిమిత్తము బెంగుళూరునుండి ఇక్కడికి వచ్చారు.

గుంటూరువద్ద లారీ ప్రమాదం

పోలీసు కానిస్టేబులు మృతి

మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డట్లు వార్త

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, జనవరి 20 : విజయవాడ పోటు మీదుగా గుంటూరువస్తున్న లారీ ఒకటి నిన్న రాత్రి ఒకరుంచిన గోడకు కొట్టుకొని పల్టీపడిన కారణంగా అందులో ప్రయాణం చేస్తున్న ఒక పోలీసు కానిస్టేబులు, వెంటనే మరణించినట్లు యిక్కడికి ఒకవార్త అందింది.

ఈ కానిస్టేబులు, నిలకలూరుపేట పోలీసు స్టేషన్‌కు చెందిన వ్యక్తి. మరొక వ్యక్తి కాలుకు తీవ్రమైన దెబ్బతగిలి అతి ప్రమాదస్థితితో ఉన్నట్లు తెలిసింది.

గాయపడకుండా తప్పించుకున్నవారెవ్వరు ఎక్కడికో పారిపోయినట్లు తెలుస్తున్నది. సంతెనగోడ పడిపోయిందిగుంటూరుకు సుమారు 10 మైళ్ల దూరంలో ఉన్న యనమదలదగ్గర యీ దుర్ఘటన జరిగింది. లారీ, సిలకలూరు పేటదాటి దాదాపు 13 మైళ్ళు ప్రయాణం చేసింది. ఇందులో కిరసనాయలు ఉన్నట్లు తెలుస్తున్నది.

కృష్ణాజలాల పంపిణీ

మహారాష్ట్ర ధోరణిపై విశ్వనాథం విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జన 20: కృష్ణాజలాల పంపిణీపై 1951నాటి ఒప్పందం ధార్వాడ, ఎల్గం, రత్నగిరి జిల్లాల అవసరాలను కూడా గమనించే జరిగింది. కేంద్ర నీటిపారుదల మంత్రి సూచనపై దరిమిలా ఆ కేటాయింపుపై వాలుగుశాతం నీరు మహారాష్ట్రకుమళ్లి కేటాయించటం అయింది కనుక ఇప్పుడు 'క్రొత్తగా మార్పు చేయవలసిన అవసరంలేదు' అని శ్రీ తెన్నేటి విశ్వనాథం 'కొయినా ప్రాజెక్టు ద్వారా కృష్ణాజలాలను మళ్ళించాలి. మళ్ళించేందుకు మహారాష్ట్ర ప్రయత్నంపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

మహారాష్ట్ర విద్యుత్శక్తి పరిశ్రమలలో దేశమంతటలో ముందంజ వేసివుంది. పండ్లు

రాష్ట్ర వార్తలు

అర్తరక్షణ సేవాసంఘం వార్షికోత్సవాలు

తెనాలి, జనవరి 18: తెనాలి శ్రీ నానీ కృష్ణకూరమేశ్వరి దేవస్థానంలో శ్రీ శంకరానంద స్వామివారి అధ్యక్షతను యీ నెల 12, 13, 14 తేదీలలో శ్రీ కు సు మ పా ర వా ద అర్తరక్షణ సేవాసంఘం దశమ వార్షికోత్సవములు జయప్రదంగా జరిగినవి. దేశం నలుమూలలనుండి భక్తులనేకులుచుంచి పుత్సవాలలో పాల్గొన్నారు. నామసంకీర్తనతో నభ ప్రాంతమున్నది. శ్రీ రామకృష్ణానంద స్వామివారు పుత్సవాలను ప్రారంభించారు. ఉపన్యాసములు, పారికభక్తులు, సంకీర్తనలు జరిగినవి. 14వ తేదీన శ్రీ మంటపాం వెంకటేశ్వరరావు అధ్యక్షతన 500 ల మంది కుంటి, గుడ్డి, కుష్ఠు, వికలాంగులకు వస్త్రదానము జరిగినది. శ్రీ నందిపాటి వెంకటనారాయణ ఆహూతులైన భక్తులందరికీ స్వాగతమువెప్పి తమ వార్షిక నివేదికను జదివి, వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

పోగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘం

నవరి 13: స్థానిక గుంటూరు ఉత్పత్తిదారుల, క్యూరర్ల సహకార సంఘానికి క్రిందివారితో కార్యవర్గము ఎన్నుకోబడినది: శ్రీ యుతులు టి. చక్రారెడ్డి (అధ్యక్షుడు), పాదిలి వేంకటేశ్వర్లు (ఉపాధ్యక్షుడు), పోతుల వెంకట నరసయ్య (కార్యదర్శి), చెంచు వెంకటాయుడు (కోశాధికారి), వంగాయలపాటి లింగయ్య, సత్యనారాయణ (సహాయ కార్యదర్శులు), పి. ఆనందరావు (ఎక్స్‌ఒఫీషియో). (స్వ. వి.)

గృహనిర్మాణ సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక

రాజంపేట, జన 18: రాజంపేట పట్టణ స్పృహ నిర్మాణ సహకార సంఘం డైరెక్టర్లుగా క్రిందివారు ఎన్నికైనారు. శ్రీయుతులు వి. ఆర్. సత్యనారాయణ, నరసారెడ్డి, కె. వెంకటయ్యనాయుడు, జల్లినరసింహులు, ఎ. సుబ్రహ్మణ్యం, దర్శిశెట్టి వెంకటసుబ్బయ్య, విలియం మజ్జానయ్య.

ఎన్నికలు విస్తరణాధికారి శ్రీ వి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యమున జరిగినది. (స్వ.వి.)

అధ్యాపకవర్గం సంతాపం

ఒంగోలు, జనవరి 13: స్థానిక మున్సిపల్ హైస్కూలు అధ్యాపకవర్గమువారు సమావేశమై, అసిస్టెంటు శ్రీ కాకర్ల రాధాకృష్ణమూర్తి మృతికి సంతాపమును వెల్లడించారు. హెడ్మాస్టరు శ్రీ ఎస్. సుదర్శనం మాట్లాడారు. (స్వ. వి.)

సాహిత్యం బాగు పడాలంటే...

కర్నూలు, జనవరి 15: "తెలుగువారి తెలుగు సాహిత్యాన్ని బలహీనపరుస్తున్నారు. ఈ సాహిత్యం బాగుపడాలంటే కవులు సమాజంలోనే చైతన్యాన్ని కలగజేయాలి." అని గద్వాల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఐ. సూర్యనారాయణ చెప్పారు.

మొన్న ఇక్కడ ఉస్మానియా కళాశాల తెలుగు భాషాసమితి ఆధ్వర్యాన జరిగిన పదకర్తల ఆంధ్ర సంస్కృతి మహోత్సవాలను ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరించేటప్పటికి తెలుగుభాష చాలా అధ్వాన్నంగా వున్నదని, తెలుగు సాహిత్యమే బలహీన పడినదని ఆయన అన్నారు.

గుంటూరు హిందూ కళాశాల తెలుగు భాషా ప్రవీణులు శ్రీ పిల్లలమర్రి వేంకట హనుమంతరావు డా. కట్టమంచి రామలింగారెడ్డి విగూర్చి మాట్లాడుతూ, సాహిత్యంలోని శాస్త్రాన్ని, శాస్త్రంలోని హితాన్ని మనవ్యయం చేయడంతోనే నిమర్శన కలదన్నారు.

ప్రారంభంలో విద్యార్థి శ్రీ సి. కృష్ణయ్య ప్రార్థన చేశారు. తెలుగు భాషాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. డి. వేంకట సుబ్బయ్య స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. జబ్బార్ నివేదికను సమర్పించారు.

డా. కూచిబొట్ల హరి అధ్యక్షతన "మహాకవి శ్రీనాథ జయంతి" జరిగినది. నిడుదవోలు కళాశాల అధ్యాపకులు శ్రీ కొత్త సూర్యనారాయణ చౌదరి ప్రారంభోపన్యాసమిచ్చారు.

తంబళ్లపల్లిలో ఆరోగ్య కేంద్రం

మదనపల్లి, జనవరి 9: మదనపల్లి తాలూకా తంబళ్లపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి డా. ఎం. బి. రామచంద్రరావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగినసభకు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ కె. ఎం. బిజయ్య స్వాగతం చెప్పారు. ఆరోగ్యకేంద్రానికిగాను, బాడుతీసుకొనకుండా భవనమునిచ్చిన శ్రీ కరణం చెంగల్‌రావును డా. రామచంద్రరావు అభినందించారు.

విద్యార్థి శిక్షణ శిబిరము

ఆదోని, జనవరి 13: స్థానిక భారతసేవక సమాజము యాజమాన్యమున గోనబావి గ్రామంలో ఏర్పాటుచేయబడిన విద్యార్థి శిక్షణ శిబిరానికి శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్య ప్రారంభోత్సవము చేశారు. శ్రీ విఠల్ మూర్తి (బి. డి. ఓ.) సమాజం పతాకాన్ని ఎగురవేశారు. సభాంతమున వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

ఒంగోలులో పురమందిరం

ఒంగోలు, జనవరి 13: ఒంగోలులో పురమందిర నిర్మాణానికి ప్రతిపాదనలు మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ సి. సీతారామయ్య చౌదరి సంపించారు.

ప్రజల విరాళాలతో ఈ పురమందిరము సబ్-కలెక్టరు బంగళాదగ్గర, పోస్టాఫీసు దగ్గర రెండవ కూరగాయల మార్కెట్ నిర్మింపబడుగలదని తెలుస్తున్నది.

అక్కడ జి. ఎస్. టి. రోడ్డులోను, ముఖ్యమైన యితర బజార్లలోను మార్కెట్ వేపర్ లైట్లు ఏర్పాటు చేయబడుతున్నవి. స్వ. వి.

కడపజిల్లాలో ఖూనీలతగ్గుదల

కడప, జన 15: కడపజిల్లాలో ఖూనీలు 24 శాతం తగ్గినవని, 1963 లో 77 ఖూనీలు జరుగగా 1964 లో 54 ఖూనీలు మాత్రమే జరిగాయని కడప పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. కె. మునస్వామిపత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

పార్టీలను, ప్రజలను అంతా ముందించే నిమిత్తము 1964 లో జిల్లాలోని పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని, దీనికి తోడు న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించాయని, తత్ఫలితంగా ఖూనీల సంఖ్య తగ్గినదని శ్రీ మునుస్వామి చెప్పారు.

సదాచార ప్రోత్సాహక సమితి

రాజోలు, జనవరి 19: ఆలీపిలి నిర్మూలనకై కేంద్రమంత్రి శ్రీ నందా కార్యక్రమమునకు దోహదముగా స్వచ్ఛంద సంఘటిత ప్రజా సహకారముకొరకు కృషి చేయుటకుగాను ఈనెల 4 వ రాజోలు తాలూకాలోని పలువురు స్వచ్ఛందసేవకులు సమావేశమై "సదాచార ప్రోత్సాహక సమితి"ని ఏర్పాటు చేశారు. శ్రీ మండలి విశ్వనాథం అధ్యక్షులుగను, శ్రీ యస్. కె. వి. యల్. యన్. ఆచారి కార్యదర్శిగను, శ్రీ రుద్రరాజు బాలసూర్య నారాయణరాజు, శ్రీ గంటు బ్రహ్మానందం కార్య నిర్వాహక సభ్యులుగా ఒక సంఘము ఏర్పాటు చేయబడినది. (స్వ. వి.)

రాయవరం సమితి బడ్జెట్

రాయవరం, జనవరి 15: రాయవరం పంచాయితీ సమితి కార్యాలయంలో శ్రీ పదాల రామారెడ్డి అధ్యక్షతన సమితి సమావేశము ఇటీవల జరుగబడినది. 1965-66 సం. నకు రూ. 29,42,185/-ల మేరకు సమితి బడ్జెట్ ఏకగ్రీవముగా ఆమోదించబడ్డినది. ఈ బడ్జెట్టులో ముఖ్యముగా రహదార్లక్రింద 1,05,800/- సమితిలోని వైద్యశాలలకు 1,33,500/- వ్యవసాయ పద్దుక్రింద 15,57,400 ప్రాథమిక విద్యకు 6,95,900/-లు, సాంఘిక విద్యకు 17,200/-లు, పశు మరియు మత్స్య పరిశ్రమలకు 33,000/-లు మంచినీటి పథకము నకు 64,000/-లు ఖర్చుచేయుటకు, సమితి ఏకగ్రీవముగా ఆమోదించబడినది. 1964-65 సం. నకు మార్పుజరిగిన బడ్జెటు కూడ సమితి సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించారు.

ధనుష్కోటికి రైలుమార్గం ప్రవీణులచే పరిశీలన

మధుర, జనవరి 20: ధనుష్కోటి చేరుటకు కొత్తరోడ్డు నిర్మాణము లేదా రైలు మార్గం పునర్నిర్మాణము గూర్చి ప్రవీణులు పరిశీలింపగలరని కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

శ్రీ పాటిల్ పాంబన్ ధనుష్కోటి శక్తిన్‌లో రామేశ్వరం రోడ్డునరకు సరుమ్మతు అయిన రైలుమార్గంలో ప్రయాణం చేశారు.

ధనుష్కోటికి ఏదో విధమైన దారి ఏర్పాటు అత్యంత అవసరమని శ్రీ పాటిల్ అన్నారు. ధనుష్కోటిలో తిరుమ కొంత కొట్టుకొనిపోయింది. శాశ్వతముగా సముద్రములో కలిసిపోయింది.

పాంబన్ రైలుమార్గం నిర్మాణము జరుగుతోందని జూన్‌లోగా పూర్తిఅయి రైళ్లు రాకపోకలు పునరుద్ధరింపబడగలవని ఆశిస్తున్నట్లు శ్రీ పాటిల్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో 12 చోట్ల గిడ్డంగులు

నిర్మాణం కానున్నట్లు కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ అధికారి వెల్లడి

తంజావూరు, జనవరి 20: 3 కోట్ల 20 లక్షల రూపాయల ఖర్చుతో కేంద్ర గిడ్డంగుల కార్పొరేషను ఆంధ్రప్రదేశ్‌లో 12 చోట్ల గిడ్డంగు నిర్మించబడగలవని కేంద్ర గిడ్డంగుల కార్పొరేషను మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సి. ఎస్. రామచంద్రన్ నేడు ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

3.15 లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వచేసేందుకు వీలుగా ఈ గిడ్డంగులు ఆంధ్రప్రదేశ్‌లో నిర్మింపబడత వన్నారు.

ఇట్లాగే ఒరిస్సాలో కూడా లక్షటన్నుల బియ్యాన్నిగాని, ధాన్యాన్నిగాని నిల్వచేసేందుకు వీలుగా ఒరిస్సాలో గూడా గిడ్డంగుల నిర్మాణం జరుగుతుందన్నారు.

అపార వ్యాపార సంస్థలు సరుకునిల్వ చేసుకునేందుకు కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్‌ను ఉపయోగించుకుంటుందని కూడా ఆయన చెప్పారు.

తంజావూరు మన్నార్‌గుడిలో నిర్మాణం అవుతున్న గిడ్డంగులను శ్రీరామచంద్రన్ తనిఖీ చేశారు.

ఇది ఒక్కొక్కటి 50 వేల లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింపబడుతున్నది.

రైలు పెట్టెలో దొంగతో ఒంటరిస్త్రీ పోరాటం

బంగారంగొలుసు తెంపుకొని చోరుని పరారీ

మద్రాస్, జనవరి 21: విజయలక్ష్మి అనే ఒక ఉపాధ్యాయిని క్రోంపేటనుండి త్యాగరాయ నగర్‌లోని ఇంటికి ఎలక్ట్రిక్ ట్రయిన్‌లో తిరిగి వస్తూవుండగా ఒక దొంగ ఆమెవున్న పెట్టెలోనికి ఎక్కి మెడలోవున్న గొలుసును తెంచుకునిపోదామని చేసిన యత్నం సందర్భములో ఆమె ఒంటరిఅయి కూడా ఆ దొంగతో తీవ్ర పోరాటం సాగించింది. చివరికి ఆ దొంగ 1½ సవరనుల ఎత్తువుండే నగముగొలుసును తెంచుకొని పారిపోయాడు.

అనమయంలో స్త్రీలపెట్టెలో ఆమె ఒక్కతేవున్నట్లు తెలుస్తోంది. పెయింట్ బాక్సు హాల్ట్‌లో రైలు ఆగినప్పుడు ఎవరో ఒకవ్యక్తి ఆపెట్టెలో ఎక్కి ఆమె వెనకనుండి గొలుసును పట్టుకున్నాడు. ఒకచేత్తో గొలుసును పట్టుకొని మరొకచేత్తో ఆలంగొలుసును లాగాలని ఆమె ఎంతో పెనుగులాడింది. చేరన్నుడు పిడికిటితోకొట్టిన పలితముగా ఆమె చెంపకు గాయంతగిలి స్పృహ తప్పి రైలు పెట్టెలో పడిపోయింది. రైలు వెమ్మదిగా తరువాతస్టేషన్ చేరుతూవుండగా వెనుకనైపు నుంచి దొంగ పారిపోయాడు. ఇంతలో కొంత మంది ప్రయాణికులు గిండీస్టేషన్‌లో రైలు ఎక్కినప్పుడు స్పృహతప్పిపడివున్న స్త్రీని చూసి స్టేషన్‌మాస్టరుకు ఫిర్యాదుచేశారు. అప్పుడు ఆమె చేతిలో సగము గొలుసువుంది. మిగతా సగాన్ని దొంగ ఎత్తుకొనిపోయాడు. తరువాత ఆమెను ఎగ్మూరు రైల్వేపోలీసులు జనరల్ ఆస్పత్రికి చేర్చగా చికిత్సచేసి పంపారు. ఎగ్మూర్ రైల్వేపోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్కు, జనవరి 20: మార్కెట్ వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.50
ముగింపు ధర	31.70

మలేసియా సమాచార మంత్రి భారత పర్యటన

కౌలాలంపూర్, జనవరి 20: ఇండోనేషియాలో వివాదలో తమ పదవిని భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి వివరించే నిమిత్తం మలేసియా సమాచారశాఖమంత్రి ఇంబోసేసుబిన్ అబ్దుల్‌రహమాన్ నేడు భారతదేశానికి బయల్దేరుతుండి బయలుదేరారు.

బాంబేలోని పూనాలోనియం కర్మాగారానికి రేపటిరోజు జరపనున్న ప్రారంభోత్సవంలో మలేసియా ప్రతినిధిగా ఆయన హాజరవుతారు.

బాంబేనుండి ఢిల్లీకి వెళ్లి, ప్రధాని శ్రీ శాస్త్రిని తదితర భారత నాయకులతో తాను చర్చలు జరపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 20: పాస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ (చండీగఢ్) డైరెక్టర్-డీన్ డాక్టర్ బి. ఎస్. చూతానీ, రాజభవన్‌కు విచ్చేశారు.

కర్నూలు మాజీ శాసనసభ్యులు పద్మశ్రీ ఎస్. ఎమ్. కె. బియబానీ గవర్నర్‌ను దర్శించారు.

సాయంత్రం గవర్నర్ శ్రీ రామపిళ్లై, శ్రీమతి సావిత్రమ్మ తాపిళ్లై విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, జనవరి 20: భారత యూనిట్ ట్రస్ట్ యూనిట్‌ల అమ్మకపు కొనుగోలు ధరలు యూనిట్ ఒకటికి వరుసగా రు. 10-55, రు. 10-05 లు. నేవుగూడా యివే ధరలు ఉంటాయి.

ఒకే మాట — ఒకే పాట

మాయాబజార్ లో 'పాట'

"చిలుకో-కోరుకో, ఎంచుకో,మించిపో,"

ఇంటర్‌మీడియట్-చిలుకోవడం...కోరుకు...దం...

మరి మాయాబజార్ లో 'మాట'

"శ్రీ గిరిజా గైడ్స్"ను

చిలుకో!...కోరుకో!...మించిపో!!

"శ్రీ గిరిజా గైడ్సు" 3,4,5 తరగతులకు

ప్రతిరచనకి అన్ని సబ్జెక్టులతో అత్యుత్తమమైనవి! (రు. 1-00; 1-25; 1-65)

నేడు (22 తేది) నుండి

సెలెక్ట్ (మద్రాసు)లో

రోజు 2-40, 6-15, & 9-45

దేవానంద్, ఆషాపరేఖ్, ప్రాణ్

రాజేంద్రనాథ్‌తో నటించిన

'జబ్ ప్యార్ కిసీసే హోతా హై'

సంగీతము: శంకర్ జైకిషన్

ప్రొడ్యూసర్, డైరెక్టర్: నసీర్ హుసేన్

కెంప్‌వారి తామర మందు

చర్మ, చీడ వ్యాధులకు



కెంప్ అండ్ కం. లి.

బొంబాయి-28

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras 29766, 29767 & 21747 Hyderabad: 42703